
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 22, జనవరి 2025 16 పేజీలు




2వ పేజీలో...

# సంక్షేమ పథకాలు అమలు నిరంతరంగా కొనసాగుతుంది

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి,జనవరి 21 ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా

# నిధులు రాక.. నిర్వహణ భారం



ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటుంది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపునకు పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగిస్తున్నారు. మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద నిధులు మంజూరు చేసి సౌకర్యాలను కల్పిస్తున్నారు. మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంపునకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. మరెన్నో పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం మండల రిసోర్స్ కేంద్రాల నిర్వహణకు నిధులు మాత్రం మంజూరు చేయడం లేదు.

ఈ క్రమంలో ఆయా మండల విద్యాశాఖ అధికారులకు నిర్వహణ భారంగా తయారైంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నిధులు మంజూరు చేయలేదు. ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడంతో మండల విద్యాశాఖ అధికారులకు, పనిచేస్తున్న సిబ్బందికి ఏమీ పాలు పోను పరిస్థితి నెలకొంది.

**ఏడు మాసాలుగా మంజూరుకు నోచని నిధులు**

**సొంత డబ్బులతో పనులు చేస్తున్న వైనం**

**తప్పని ఇబ్బందులు**



2 లో..

గత డిసెంబర్ మాసంలో 20 రోజులకు పైగా సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన సంగతి తెలిసిందే. సర్వీసు క్రమబద్ధీకరించాలని, వేతనాలను పెంచాలని తదితర డిమాండ్లతో ఆందోళన చేపట్టగా ప్రభుత్వము స్పందించి ఉద్యోగుల నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆ తర్వాత కూడా మండల విద్యా వనరుల కేంద్రాలకు మాత్రం నిర్వహణలో భాగంగా నిధులు నేటికీ మంజూరు చేయలేదు. మండల స్థాయిలో మండల విద్యా వనరుల కేంద్రం పాఠశాలలకు సంబంధించి సమాచారాన్ని సేకరించడంలో ప్రధాన భూమిక వహిస్తుంది. జిల్లా విద్యాశాఖ అధికారులకు అడిగిన నివేదికలు అందాలంటే మండల స్థాయిలో విద్యా వనరుల కేంద్రం నుండి పంపాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో నిర్వహణ నిధులు మంజూరు కాకపోవడం ఇబ్బందిగా మారిందని తిప్పలు తప్పడం లేదని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ఒక్కొక్క మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ తో పాటు ఇద్దరు



2 లో..

# అధికారులకు తప్పని.. నిరసన సెగలు

**-పేర్లు గల్లంతయ్యాయని నిలదీత**

**-దాటవేసే ధోరణి అవలంబిస్తున్న అధికారులు**

**-పోలీసుల పహారా నడుమ సాగిన గ్రామసభలు**

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గ్రామసభల్లో తొలిరోజే అధికారులకు ప్రజల నుంచి నిరసన జ్వాలలు వ్యక్తం అవుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించే ప్రయత్నం చేస్తుండగా జిల్లా పరిధిలోని కొన్ని గ్రామాల్లో ప్రజలు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. నిలువ నీడ లేకపోయినా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో తమ పేర్లు ఎలా తొలగిస్తారంటూ

## ప్రజా పాలన గ్రామసభ జాబితాలలోని పేర్లపై అయోమయాన్ని తొలగిస్తూ..

# కలెక్టర్ స్పష్టత



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 21

ఆయా పథకాల కింద గతంలో చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా వచ్చిన జాబితాను మాత్రమే గ్రామసభలలో చదివి వినిపించడం జరుగుతున్నదని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. జాబితాలో ఎవరి పేర్లయినా రానట్లయితే కంగారు పడాల్సిన అవసరం లేదని , అందుకే రాష్ట్ర ప్రభుత్వం అలాంటివారి కోసం ప్రత్యేకంగా గ్రామసభలలోనే తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని, వెసులు బాటును కల్పించిం దని తెలిపారు. ఒకవేళ గ్రామ సభలలో కూడా దరఖా స్తు సమర్పించలేకపోతే ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపాలిటీలలో అయితే మున్సి పల్ కమిషనర్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ సేవ కేంద్రాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు దరఖాస్తులను సమర్పించవచ్చని ఆమె పునరు ద్ఘాటించారు.

8వ పేజీలో...

## నిధులు రాక.. భారమైన నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి..)

ఆపరేటర్లు ఉద్యోగులు పనిచేస్తారు. గత కొంతకాలంగా మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో రెండు నెలల క్రితం ఎంఈఓలను కూడా భర్తీ చేశారు. ప్రస్తుతం ఎంఈఓ లే సొంత డబ్బులు వెచ్చించి ఎంఆర్ సి కేంద్రాలను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ఏడు మాసాలుగా నిర్వహణకు నిధులు విడుదల కావడం లేదు. సూర్యాపేట జిల్లాలో 23 ఎంఆర్సీలు ఉన్నాయి. 475 గ్రామపంచాయతీలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరుతెన్నులను పాఠశాలలకు సంబంధించిన నివేదికలను ఎంఈవో లే పంపాల్సి ఉంటుంది. ఇటు జిల్లా విద్యాశాఖ అధికారికి అటు ఉన్నత అధికారులకు నివేదికల ను పంపుతారు. నల్లగొండ జిల్లాలో 31 మండల విద్యా శాఖ వనరుల కేంద్రాలు ఉన్నాయి. 844 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశా లల నిర్వహణకు సంబంధించి నివేదికలను ఆయా మండల విద్యాశాఖ అధికారులు పంపా ల్సి ఉంటుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండల విద్యా వనరుల కేంద్రాలు ఉన్నా యి. 427 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి నివేదికలను మండల విద్యాశాఖ అధికారులు ఉన్నత అధికారులకు పంపాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏడు మాసాలుగా నిధులు రాక నిరుత్సాహం చెందుతున్నారు. సంవత్సరానికి ఒక్కొక్క ఎంఆర్సికి నిర్వహణ నిమిత్తం 50 వేల రూపాయల నుండి 80 వేల రూపాయల వరకు ప్రభుత్వము నిధులు మంజూరు చేస్తుంది.

ఈ విద్యా సంవ త్సరం మాత్రం రూపాయి కూడా విడుదల చేయ లేదు. తాగునీటి సౌకర్యం మరుగుదొడ్ల క్లీనింగ్ విద్యుత్ బిల్లులు ఇంటర్నెట్ చార్జీలు ఫర్నిచర్ మరమ్మతులు సమావేశాల నిర్వహణకు కావల సిన ఖర్చులకు సంబంధించి నిధులు ప్రభుత్వ ము విడుదల చేయాలి. ఎంతకాలం చేతి నుంచి ఖర్చు చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

ఇబ్బందులను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం వద్ద బడ్జెట్ లేక నిధులు మంజూరు కావడం లేదు. మండల విద్యా వనరుల కేంద్రం నిర్వాహకుల ఇబ్బం దులను గుర్తించి వెంటనే నిర్వహణ నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.

## అధికారులకు తప్పని నిరసన సెగలు

(మొదటి పేజీ తరువాయి..)

లబ్ధిదారులను నిలదీస్తే అందుకు సరైన సమాధానం చెప్పడానికి అధికారులు దాటవేసే ధోరణి అవలంభించారు. గతంలో నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన ధరఖాస్తుల సందర్భంగా తమకు రేషన్‌కార్డు మంజూరు చేయాలంటూ ధరఖాస్తులు చేసుకున్న తమ పేర్లను అర్హులైన లబ్ధిదారుల జాబితాలో ఎందుకు చేర్చలేదంటూ యాదాద్రి జిల్లా, గుండాల మండలం వంగాల, అనంతారం, పోచంపల్లి మండలంలో జలాల్‌పురం, మోహన్‌నగర్, సంస్థాన్‌నారాయణపురం మండలంతో పాటు మోత్కూరు మండలంలో పాలడుగు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అధికారులను ప్రశ్నించారు. పాలడుగు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నప్పటికి ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద విడుదల చేసే సబ్సిడీ నిధులు తమ ఖాతాలో జమకు నోచుకోవడం లేదంటూ అధికారులను నిలదీస్తే సరైన సమాధానం రాకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అయ్యింది. అడ్డగూడూరు మండలం మారాయికుంట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రుణమాఫీకే తాము అర్హులై ఉన్నప్పటికి తమకు ఇంతవరకు రుణమాఫీ నిధులు మంజూరు కావడం లేదంటూ గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళి తమ ఆవేదనను వెలుబుచ్చారు. పోచంపల్లి మండలంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే సమక్షంలోనే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో భాగంగా వెల్లడించిన జాబితాలో తమ పేర్లు గల్లంతయ్యాయని గృహ నిర్మాణ, రేషన్‌కార్డుల లబ్ధిదారుల జాబితాల ప్రకటనలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలుగచేసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. అర్హులైన వారందరికి ఇండ్లు, రేషన్‌కార్డులను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీని ఇవ్వడంతో గ్రామసభ ప్రశాంతంగా జరిగింది. వంగాల గ్రామంలో నిలువ నీడ లేని అనేకమంది లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో చోటు దక్కడం లేదని అధికారులను నిలదీస్తే ఏ ప్రమాణికం మీద లబ్ధిదారులను గుర్తించామో వివరించే ప్రయత్నం చెప్పలేకపోతుండడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు గ్రామసభలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు బలగాలు పహారా కాసాయి. ఇదిలా ఉండగా డిశంబర్ 28 నుంచి జనవరి 6,2024 వరకు నిర్వహించిన ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణలో భాగంగా నిర్వహించిన గ్రామసభల్లో రేషన్‌కార్డుల కోసం చేసుకున్న ధరఖాస్తులను ఎందుకు బుట్టదాఖలు చేశారని నిలదీసే ప్రమాదం తలెత్తడంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం సదరు లబ్ధిదారుల వివరాలను గ్రామసభకు తీసుకువచ్చి చదువుతూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప అర్హుల వివరాలను ఎందుకు బహిర్గతం చేయడం లేదంటూ జిల్లాలో నిర్వహించిన గ్రామసభల్లో కొంతమంది లబ్ధిదారులు నిలదీస్తే సంబంధిత అధికారుల నుంచి సమాధానం రావడం లేదు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా 114 గ్రామసభలు గ్రామీణ ప్రాంతాల్లో, 25 గ్రామసభలు అర్బన్ ప్రాంతంలో నిర్వహించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా అమలు చేసే సంక్షేమ ఫలాల నిజమైన లబ్ధిదారుల దరికి చేరేలా గ్రామసభలోనే అర్హులైన లబ్ధిదారుల వివరాలను వెల్లడించి పేద ప్రజలకు ఏ మేరకు అండగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.

# సంక్షేమ పథకాలు అమలు నిరంతరంగా కొనసాగుతుంది

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ హనుమంత రావు స్పష్టం చేశారు. మంగళవారం భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెంలో నిర్వహించిన ప్రజాపాల గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈనెల 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి కలెక్టర్ గ్రామస్తు లకు వివరించారు. ఈ పథకాల క్రింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భరోసా కల్పించారు. వ్యవసాయ సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా గుర్తించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. అదేవిధంగా సాగు భూమిలేని వ్యవసాయ కూలీ



కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నమోదు చేయబడి 202324 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తు సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా నిర్ధారించమని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారితో పాటు అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు . అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామ సభల ద్వారా ఆమోదించుకొని, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందన్నారు.

ఈ విషయంలో అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గత గ్రామ సభ లో ఇళ్ళు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని అన్నారు. వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభల్లో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామసభ వీటికి ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పేకాట స్థావరాలపై ఎస్ఓటి పోలీసుల మెరుపు దాడులు

**ఐదురుగు అరెస్టు రూ.47 వేల నగదు, రెండు సెట్ల కార్డులు స్వాదీనం**

**చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం గ్రామ పరిధిలోని శ్రీనీ కంపెనీ వెనుకాల పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటి పోలీసుల టీం, చౌటుప్పల్ పోలీసులు ఎస్ఐ కృష్ణమాల్‌తో కలిసి దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఐదురుగిని అదుపులోకి తీసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్‌బి.నగర్‌లోని సహారాకు చెందిన బాల శివాజీ(26), పశ్చిమగోదావరి జిల్లా మేడిపల్లికి చెందిన కమండల్ అశోక్(55), చౌటుప్పల్‌కు చెందిన పెనాల్టీ నవీన్‌రెడ్డి(34), మిర్యాలగూడలోని రాణిపాలెంకు చెందిన సమ్మిడి రమణకుమార్, కృష్ణా జిల్లా బృందావన్ కాలనీకి చెందిన అంబటి శేఖర్‌బాబులను అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి వెంకటేశం పరారు అయినుట్లు తెలిపారు. అదుపులోకి తీసుకన్న వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ.47 వేల నగదు, రెండు సెట్ల కార్డులను స్వాదీనం చేసుకన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పథకాల అమలు నిరంతర ప్రక్రియ**

**నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి**

**గ్రామ ,వార్డు సభలలో పాల్గొన్నజిల్లా కలెక్టర్**

**ఖమ్మం కార్పొరేషన్/ఖమ్మం రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు. 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు.

ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు, జాబితాలో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు.

# ప్రజా పాలన మొదటి రోజు ముగిసిన గ్రామసభలు

ప్రజలనుంచి విశేష స్పందన..

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 21** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12 మున్సిపల్ వార్డుల్లో నిర్వహించే గ్రామసభలు మంగళవారం నుంచి ప్రారంభమ య్యాయి. ఈ నెల 21 నుంచి 24 వరకు నాలుగు రోజులపాటు జరిగే గ్రామసభలలో, మొదటిరోజు 1, 5,10 వ వార్డులకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించారు. ఆయా వార్డులకు సంబంధించి ప్రవేశపెట్టే జాబితాలలో అర్హత ఉండి, పేరు లేని వారి నుంచి వెంటనే నూతన దరఖాస్తులను స్వీకరించటం జరిగింది.ఇందుకోసం వార్డుల వారీగా గ్రామసభ జరిగే చోటనే ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశారు .కొద్ది రోజుల క్రితం కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పథకాల అమలు కోసం అర్హులైన లబ్ధిదారుల జాబితాలను అధికారులు నాలుగు రోజులుగా వార్డుల వారీ సర్వే చేసి రూపొందించిన లిస్ట్ ను మంగళవారం నుంచి జరుగుతు న్న మున్సిపల్ వార్డు గ్రామ సభల్లో జాబితాలను ప్రదర్శిచారు. వాటిపైన ప్రజల నుంచి వచ్చి న అభ్యంతరాలు స్వీకరించి ,ఎవరివైనా అర్హుల పేర్లు జాబితాలో లేకపోతే, వెంటనే వారి నుంచి ప్రత్యేకంగా కొత్త దరఖాస్తు



లను స్వీకరించారు. నేడు 2,6,11 వార్డులకు సంబంధించిన గ్రామసభలు నిర్వహించ నున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిరుమల కొండ మోహన్‌రావు, హీరేకార్ రమేష్ జి, మంగతా నాయక్, నాగ శిరీష మోహన్ నాయక్,ఆదాసువిక్రమ్, వార్డు ఆఫీసర్ చెన్నమల్లు,వెంకటయ్య పాల్గొన్నారు.

## పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకునే అవకాశం: కమిషనర్, ఎంపీడీవో

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 21:*




అర్హత ఉండి మీకు గ్రామ సభలో చదువుతున్న జాబితాలో ఇందిరమ్మ ఇల్లు , ఇందిరమ్మ ఆర్థిక భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు ఉన్నట్లయితే ఆయా గ్రామసభల్లో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గా రెడ్డి , ఎంపీడీవో సుజాత అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని 1,5, 9వ వార్డులలో వార్డు సభలను అదేవిధంగా మండలంలోని తిమ్మాపురం, కొత్తపల్లి, పంగవాను కుంట, పంగవాని కుంట తండా, వీర్లగడ్డతండాలలో గ్రామసభలు నిర్వ హించి లబ్ధిదారుల లిస్టులను చదివి వినిపించి పేర్లపై అభ్యంతరాలు ఏమైనా ఉన్నాయని గ్రామస్తులను అడిగారు. కొన్నిచోట్ల మా పేర్లు రాలేదని మేము దరఖాస్తు చేసుకున్నా కూడా మా పేర్లు రాకుండా కొంత ఆర్థికంగా ఉన్న వారి పేర్లు లిస్టులో కనిపిస్తున్నట్లు ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరుస్తూ మళ్లీ దరఖాస్తులు చేశారు. కార్యక్రమంలో ఎడవెల్లి నరేందర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్రారెడ్డి, నల్లగొండ సుధాకర్, నల్లబోతు వెంక టయ్య,చాపలసైదులు, జూపల్లి శ్రీనివాస్, శివాని తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10 వరకు బంజారా భవన్ పనులను పూర్తి చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 21:*



హాలియా మున్సిపాలిటీలో నిర్మిస్తున్న బంజారా భవన్ ను ఫిబ్రవరి 10వ తేదీ వరకు పనులను పూర్తి చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంగోత్ భగవాన్ నాయక్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ఆదేశానుసారం బంజారా భవన్ పనులను అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 15 నుంచి సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాలు ఉంటాయని 10వ తేదీ లోపు పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆయన వెంట సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాండు నాయక్, సోషల్ వెల్ఫేర్ డి ఈ సత్యనాదం, కాంట్రాక్టర్ ఎస్ఎస్ గోరసి తదితరులు ఉన్నారు.

## కంచర్ల భూపాల్ రెడ్డి పై దాడి నీ ఖండించిన మాజీ ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 21:*

టిఆర్ఎస్ నేతల ఫ్లెక్సీలను తొలగించడాన్ని మున్సిపల్ అధికారులను ప్రశ్నించడానికి వెళ్లిన నల్లగొండ టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పై కోమటిరెడ్డి అనుచరులు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన అంటే ప్రజల తరపున ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీల నాయకుల పై దాడులు చేయడం అని అన్నారు. ఇలాంటి దాడులతో భయపడేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు అన్నారు. ప్రభుత్వ ఒత్తిడికి తలోగ్గి పోలీసులు అక్రమ కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పోలీసులు సహకరించవద్దన్నారు. అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సంక్షేమ పథకాలు అర్హుల ఎంపికకే గ్రామసభలు

మండల ప్రత్యేక అధికారి శిరీష

*మునగాల, జనవరి 21 ప్రభాతవార్త*



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హుల ఎంపిక కోసమే ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు, మంగళవారం మండల పరిధిలోని ఆకుపాముల, నారాయణగూడెం, నేలమర్రి, విజయరాఘవాపురం, ఈదులవాగు తండ, కోదండరాంపురం గ్రామాలలో మొదటిరోజు గ్రామ సభలు నిర్వహించారు. నారాయణగూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆమెమాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీ నందు గ్రామ ప్రజలందరి సమక్షంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించిన అనంతరం వివిధ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తులను వారి ముందే బహిరంగంగా గ్రామపంచాయతీ నోటీసు బోర్డు నందు అంటించడంతోపాటు వారి వివరాలను సమావేశంలోనే బహిరంగపరిచి లోటుపాట్లను సరిచేసి, ఎవరైనా అర్హులు ఉన్న ఏమైనా అభ్యంతరాలు ఉన్న వారి నుండి మరలా దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరించనట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారుల పూర్తి నివేదికను పొందుపరచడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు సయమనంతో స్థానిక అధికార యంత్రంగానికి గ్రామ సభల్లో సహకరించాలని ఆమె కోరారు. నారాయణ గూడెం గ్రామపంచాయతీలో జరిగిన సమావేశంలో రసాభాసగా మారగా పోలీసులు రంగ ప్రవేశం చేయడం జరిగింది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఉద్రృత వాతావరణాన్ని సర్దుమనిచేందుకు ప్రయత్నించి ప్రజలకు సర్ది చెప్పారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, నయాబ్ తాసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మున్సిపాలిటీలో గ్రామ సభలు ద్వారా సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోండి

కమిషనర్ దండు శ్రీనివాస్




**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 21** నందికొండ మునిసిపాలిటీలో ఒకటో వార్డు,ఐదో వార్డ్,పదో వార్డులలో గ్రామ సభలను నిర్వహించారు గ్రామ సభలలో నందికొండ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ వార్డ్ అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నందికొండమున్సిపాలిటీలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని అన్నారు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న జాబితాను తయారు చేస్తున్నామని అన్నారు.ఈ గ్రామ సభలు ఈనెల 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకొని వారు గ్రామసభలలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. నందికొండ మున్సిపల్ కార్యాలయానికి నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో మేనేజర్ అర్చన,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్,సిబ్బంది జయరాజ్,సైదారావు,అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

*కోదాడ, జనవరి 21, ప్రభాతవార్త:*



మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్య లు అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తితో కలిసి వారు ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం,స్నేహభావం పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు న్యాయవాదులు, సిబ్బంది క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల రామిరెడ్డి, గట్ల. నరసింహా రావు, చింతకుంట్ల. రామిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు వెంకటేశ్వర్లు, హేమలత, బాదే దుర్గ, దొడ్డ శ్రీధర్, ఈదుల కృష్ణయ్య, ఎండి రియాజ్, కోదండపాణి, మల్లికార్జునరావు, ఎండి నసీర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మునగాల జనవరి 21 ప్రభాత వార్త :** మండల పరిధిలోని బరాకది గూడెంలో సిసి నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాల సామేలు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఎన్ఆర్ఎస్ ఈజీఎస్ కింద మంజూరైన 8లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు పూర్తిస్థాయిలో మంత్రి ఎమ్మెల్యే సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, రాంరెడ్డి, ఇంద్రారెడ్డి, సైదులు,రాంబాబు, కోటేశ్,నాగుల్ పాషా గోదాటి వెంకన్న,చేగొండి శ్రీనివాస్,యూసఫ్‌పాషా, వెంకటేశ్వర్లు, గ్రామస్థులు,పాల్గొన్నారు.

# రసాభసగా గ్రామసభలు

### అధికారులు ప్రకటించిన జాబితాలపై దరఖాస్తుదారుల ఆగ్రహం

**కోదాడ, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పట్టణంలో వార్డుల వారీగా గ్రామాలలో గ్రామసభలు మంగళవారం అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో ప్రజా పాలన దరఖాస్తు పేరుతో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు సబ్సిడీపై గ్యాస్ తదితర సంక్షేమ పథకాలకు సంబంధించి అన్ని గ్రామాల ప్రజల నుండి దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించింది అదేవిధంగా మీసేవ కేంద్రాల ద్వారా సైతం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తుదారులను పరిశీలించి అర్హులను గుర్తించడం జరిగింది అర్హుల జాబితాలను ప్రకటించేందుకు మంగళవారం నుండి గ్రామ సభలను నిర్వహించడం అధికారులు ప్రారంభించిన నేపథ్యంలో మంగళవారం మండల పరిధిలోని గుడిబండ కాపుగల్లు అడ్లూరు అల్వాపురం గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో ప్రజలు అధికారులపై అర్హుల జాబితాకు సంబంధించి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేశారు. రేషన్ కార్డులకు సంబంధించి వందలాది సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటే పదుల సంఖ్యలో కూడా రేషన్ కార్డులను మంజూరు చేయలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు దక్కలేదని అనర్హుల పేర్లు మాత్రమే ఎంపిక జాబితాలో ఉండడం పట్ల దరఖాస్తుదారులు విస్మయం వ్యక్తం చేశారు. ఎంపిక ప్రక్రియను ఏ ప్రాతిపదికన చేశారనే దరఖాస్తుదారుల ప్రశ్నలకు సమాధానం దొరకలేదు. అర్హులై ఉండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రానివారు గ్రామసభలోనే



దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలపడంతో గ్రామస్తులు వారికి కావలసిన పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు నిర్ణయించిన అర్హుల జాబితాలతో గ్రామాలలోని అధికార పార్టీ నాయకులు సైతం తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది తమ తమ గ్రామాలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేసే బాధ్యత అప్పజెప్పినట్లయితే గ్రామాలలో నేరుగా సర్వే చేసి ప్రతి దరఖాస్తుని పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా చూసేవాళ్ళమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారో తెలియచేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో రామచంద్రరావు, డిటి సురయ్యా, ఏఓ రజిని, కార్యదర్శి వెంకట్ నారాయణ వివిధ విభాగాల అధికారులు నాయకులువరప్రసాద్ రెడ్డి ఒరుగంటి శ్రీనివాసరెడ్డి తొండపు సతీష్ నంబూరి సూర్యం బాల బోయిన రాజు నరసింహారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభల్లో లొల్లి లొల్లి

### అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు



**అనంతగిరి జనవరి 21 ప్రభాత వార్త:** గ్రామాల్లో జరిగిన సభల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.అనర్హులను లబ్ధిదారులుగా ప్రకటించారు అంటూ ప్రజలు, ఆందోళనకు దిగారు.మళ్ళీ సర్వే చేసి లబ్ధిదారులను గుర్తించాలని స్థానికులు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల పంపిణీ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు పలు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయంల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు.మొదటగా గ్రామ సభలకు పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షత వహించగా,మండల అధికారులు పథకాలకు సంబంధించిన వివరాలను ప్రజలకు చదివి వినిపించారు.రైతు భరోసా పథకం వివరాలు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూలీలకు సంబంధించిన వివరాలు,రేషన్ కార్డుల ఎంపిక విధానం,ఇందిరమ్మ ఇళ్ల అర్హుల వివరాలను ఒక్కొక్కటిగా స్పష్టంగా తెలియజేశారు.ప్రథమంగా గ్రామ రెవెన్యూ,వ్యవసాయ అధికారి,రైతు భరోసా పథకానికి అర్హులైన రైతుల వివరాలను వివరించారు.రైతు కూలీలకు ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజుల పైగా పని చేసిన వారికి అందజేసే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు.గ్రామసభలో ప్రకటించిన పథకాల వివరాలు విన్న గ్రామ ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు.పథకాలు కేవలం కొంతమందికి మాత్రమే అందజేసి,చాలా మంది అసలైన అర్హులను పక్కనబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని,గ్రామంలో చాలా మంది ఇళ్లులేక అవస్థలు పడుతున్నారని ప్రజలు నిలదీశారు.ప్రజల అంచనాలను నెరవేర్చేందుకు,ఈ పథకాల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం అత్యవసరమని,అధికారులు సర్వేను సమగ్రంగా నిర్వహించి,ప్రతి అర్హుడికి తగిన న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.నిజమైన లబ్ది దారులకు పథకాలు లబ్ది జరగలేదంటూ తమకు న్యాయం చేయాలంటూ ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కార్యదర్శుల పోస్టుల భర్తీకి డిమాండ్

**నడిగూడెం, జనవరి 21, ప్రభాతవార్త** మండలంలో పలు గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. 15 గ్రామ పంచాయతీలకు 12 మంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. మూడు గ్రామాల్లో పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్న వారికే అదనపు బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అదనపు బాధ్యతలను నిర్వహించడం కార్యదర్శులకు భారంగా పరిణమించింది. నడిగూడెం, బృందావనపురం, చాకిరాల గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు లేరు. పక్క గ్రామాల కార్యదర్శులకు అదనపు బాధ్యతలను కేటాయించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. రోజురోజుకు పనులు పెరుగుతున్నాయి. ఒక గ్రామంలోనే పనులు నిర్వహించాలంటే ఇబ్బందిగా మారిన తరుణంలో మరో గ్రామంలో పనులు చేపట్టడం భారమైందని కార్యదర్శులు అంటున్నారు. ఉన్నతాధికారులు ఎప్పుడూ ఏ నివేదిక అడుగుతారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఎంతో అలర్టుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇళ్ల పన్నులు వసూలు చేయడం కూడా ఇబ్బందిగానే మారింది. కార్యదర్శులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సుమారు 50 రకాల విధులను నిర్వహించాల్సివస్తుంది. ఉన్న సమయం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఒక్కొక్క గ్రామానికి ఒక పంచాయతీ కార్యదర్శి ఉండాలి. చాలాచోట్ల ఖాళీలు ఉండటంతో ఉన్నవారికి అదనపు బాధ్యతలు ఇచ్చి కాలం గడుపుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మండలంలో గ్రామసభల నిర్వహన

**నడిగూడెం, జనవరి 21, ప్రభాతవార్త** మండలంలో నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమల్లో భాగంగా మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. మండలం లోని 15 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. అభ్యంతరాలను స్వీకరించారు. ఈనెల 26 నుండి పథకాలను ప్రభుత్వము సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టగా లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించారు. రైతు భరోసా కింద పైకము ఈనెల 26 తర్వాత రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ మాట్లాడుతూ అర్హులు అందరికీ పథకాలు అందుతాయని అన్నారు. జాబితాలో పేరు లేనివాళ్లు తిరిగి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఇమామ్, ఎంపీ ఓ విజయ కుమారి, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

***కోదాడ, జనవరి 21, ప్రభాతవార్త:***



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వం అర్హులైన రైతులకు నాలుగో విడత రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా రైతుల పక్షాన ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పిఎసిఎస్ పరిధిలోని 154 మంది రైతులు తీసుకున్న 92 లక్షలు మాఫీ చేసిన సందర్భంగా ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. రెండు లక్షల పైన తీసుకున్న రుణాలు ఇంకా వివిధ కారణాల చేత మిగిలి ఉన్న రైతుల రుణాలు కూడా త్వరలోనే మాఫీ అవుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరి రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పసుల రామ్మూర్తి పై ఫిర్యాదు



**మునగాల జనవరి 21 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షుడు గుడిపాటి కనకయ్యమాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రకమిటీఇచ్చిన పిలుపుమేరకు మహాజననేత మందకృష్ణ మాదిగని రాళ్లతోకొట్టిచంపేస్తారనిమాట్లాడిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తిని వెంటనే అరెస్టుచేయాలని ఆయన మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.పి.జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,లు హాజరై మాట్లాడుతూ మాజాతి నాయకుడు సామాజిక న్యాయస్ఫూర్తిప్రదాత,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ను ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగితే జనంరాళ్లతో కొట్టి చంపుతామని సంఘబహిష్కరణచేయాలని చంపుతామని బెదిరించారన్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, పై అత్యాయతనం కేసు తక్షణమే నమోదు చేసి ఇరువురిని వెంటనే అరెస్టు చేయాలని, ఎమ్మార్పీఎస్ పక్షాన ఎస్సై పిటిషన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కులసంఘంపోరాటసమితి జిల్లాఅధికాం ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ,మాజీమండల ఉపాధ్యక్షులు మొలుగూరి వెంకటేశ్వర్లు గుడిపాటి పెద్ద కనకయ్య మొలుగూరి శ్రీకాంత్ మాదిగ, మొలుగూరి ప్రదీప్, మేరీగ

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**కోదాడ జనవరి 21 ప్రభాత వార్త.** కోదాడ పట్టణ పరిధిలో గోపిరెడ్డి నగర్, భవాని నగర్, బాలాజినగర్, రామూర్తినర్ ప్రాంతంలోబుధవారం ఉదయం 9గంటలనుడి మధ్యాహ్నం 1వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కోదాడ పట్టణ ఏ ఇ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ తీగలను మార్చావాల్సిన అవసరం వున్నందున ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నాదున వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని అయన కోరారు. ముత్తయ్య,మేరిగ వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

## మునిసిపల్ పరధి లో వార్డు సభలు నిర్వహణ.

**కోదాడ జనవరి 21 ప్రభాత వార్త.** కోదాడ మున్సిపాలిటీలో పరధిలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు సర్వేలో వార్డుల వారిగా మంగళవారం సభలు నిర్వహిచారు.మొదటి రోజు 1,2,4,7,8,9,13,14,30 వార్డులో సభలు నిర్వహించారు. బుధవారం 5,6,10,11,1215,16 వార్డులలో గురువారం 19,20,21,22,23,24,25,26,27 వార్డులో 24 న 3, 17,28,29,30,31,32,33,34,35 వార్డులలో నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి లబ్ధిదారునికి చేరేవరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది

## అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

*వలిగొండ జనవరి 21 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల అందించేందుకు ఇటీవల సర్వే చేసి ధ్రువీకరించిన లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా నిర్వహించడం జరుగుతుందని, చివరి లబ్ధిదారునికి చేరేవరకు ముందుగా ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, స్థలం లేని వారికి ప్రభుత్వం స్థలం కేటాయించిన తరువాత ఇంటి నిర్మాణం చేపడుతుందని, పెంకుటిల్లు రేకుల ఇల్లు ఉన్నవారికి తప్పకుండా అవకాశం కల్పిస్తారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మాత్రం ఉపాధి హామీ పథకంలో 20 రోజులు చేసిన వారిని గుర్తించి వారికి భూమి లేనట్లయితే సంవత్సరానికి 12 వేల రూపాయల అందిస్తారని అన్నారు. రైతు భరోసా మాత్రం వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూములకు మాత్రమే అందిస్తారని తెలిపారు. రేషన్ కార్డు లేని వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, కుటుంబ సభ్యుల పేరు కూడా రేషన్ కార్డులో చేసుకునే



అవకాశం నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొదటి రోజు మండలంలోని అక్కంపల్లి, చిత్తాపురం, దాసిరెడ్డిగూడెం, దుప్పల్లి, ఏదుల్లగూడెం, గోకారం, గొల్నెపల్లి, కంచనపల్లి, నరసయ్య గూడెం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. అక్కంపల్లి లో నీటిపారుదల శాఖ ఏ ఈ ఈ శిల్ప, డి పి ఎం ఆనంద్, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

*మోత్కూర్ జనవరి 21 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ భరోసా పథకం రైతు భరోసా పథకం అన్ని అందుతాయని అర్హులైన వారు ఆందోళన చెందనవసరం లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామసభలో వారు మాట్లాడారు అర్హులైన వారిని ఎంపిక చేసామని అనివార్య కారణాలవల్ల అర్హులుగా ఉండి కానటువంటి వారిని కూడా మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రతి గ్రామంలో గ్రామ పాలన కార్యక్రమంలో కౌంటర్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు అనర్హులు లైనటువంటి వారు కూడా ఉన్నట్లయితే వారి పేరును కూడా మాకు తెలియజేసినట్లయితే వాటిని తొలగిస్తామని తెలిపారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ పేద ప్రజలకు



న్యాయం చేయడానికి ప్రజా పాలన గ్రామస్థల ద్వారా నుండి ఎంపిక చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు గత ప్రభుత్వం రాళ్ల గుట్టలు ఉన్న దళారులు కూడా రైతుబంధు ఇచ్చిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ద్వారా సాగుకు అనువైన భూములకే రైతు భరోసా ఇవ్వడానికి నిర్ణయించినట్లు ఆయన తెలిపారు మహిళలకు ఉచిత బస్సు పేదలకు ఉచిత కరెంటు సబ్సిట్ సబ్సిడీపై గ్యాస్ ఇస్తుందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు గ్రామ పాలన స్పెషల్ ఆఫీసర్ రమణ వెరీ మండల స్పెషల్ అధికారి యాదయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# ప్రజాపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

*అడ్డగూడూరు, జనవరి 21 ప్రభాత వార్త:*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండలంలోని మానాయికుంటలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. భూమి లేని కుటుంబాలు గత ఏడాదిలో 20దినాలు ఉపాధి హామీ పనులకు వెళ్లిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందన్నారు. అనంతరం నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులు పేర్లను అధికారులు గ్రామసభలో చదివి వినిపించారు. దీంతోపాటు చిర్రగూడూరు, చిన్నపడిశాల, బొడ్డుగూడెం గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వి.కృష్ణ, తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఎంఈవో సబిత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, గ్రామ ప్రత్యేక అధికారి యెర్ర



ప్రేమలత, పంచాయతి కార్యదర్శి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ మేడబోయిన శ్రీశైలం, మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్, నాయకులు బాలెంల సైదులు, మేడబోయిన శ్రీను, కడారి శ్రీను, తరాల శ్రీశైలం, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కడారి పద్మ, బోడ యాదగిరి, ఉప్పుల వినోద, గజ్జి లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆంగ్ల భాషతోనే భవిష్యత్తు

## కె సత్యనారాయణ జిల్లా విద్యాధికారి

*భువనగిరి రూరల్ జనవరి 21 ప్రభాతవార్త*

:యాదాద్రి భువనగిరి జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వెన్నెల కళాశాలలో మండల స్థాయిలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ఉపన్యాస, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పై పోటీలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కె సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ , విద్యార్థులకు ఆంగ్ల భాషతోనే భవిష్యత్తు ఉందని, విద్యార్థుల్లో ఉన్న ఆంగ్ల భాష నైపుణ్యాలను వెలికి తీయటానికి, విద్యార్థులకు ఆంగ్ల భాష పట్ల ఉన్నటువంటి భయాన్ని తొలగించడానికి, ఎ ల్టా జిల్లా కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ధైర్యం బలపడుతుందని, భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవడానికి సహకరిస్తుందని, కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా బాగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. జిల్లాలోని ఆంగ్లభాష ఉపాధ్యాయులందరూ కూడా విద్యార్థులతో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందేలా కృషి చేయాలని అవసరమయితే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో సి ఏం ఓ పి లింగారెడ్డి , ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మోహన్ రావు, కోశాధికారి బి ప్రభాకర్ రెడ్డి ఒలంపియాడ్ జిల్లా కో ఆర్డినేటర్ కె రమేష్, ఫెసిలిటేటర్ ఎం. సైదులు, న్యాయ నిర్ణేతలు బి రవికుమార్, మల్సూర్, భాస్కర్ రెడ్డి, ఫెభా, పి సతీష్ కుమార్, ఎల్టా మండల కోఆర్డినేటర్స్, జిల్లాలోని ఆంగ్లభాష బోధించే ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త



# దాచారం ప్రజాపాలన గ్రామ సభలో లో రసా బస

*మోత్కూర్ జనవరి 21 ప్రభాతవార్త.*

మోత్కూరు మండలం దాచారం గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా జరిగిన గ్రామసభలో మంగళవారం రసాభాసగా మారింది ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మ భరోసా పథకాలలో ఎంపిక చేసిన లబ్ధిదారుల ప్రక్రియ సరిగా లేదని భూములు ఉన్నవారికి ఉపాధి హామీ పథకం కూలీలుగా నమోదు చేశారని ఇండ్లు ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అనరులను లబ్ధిదారులుగా చేర్చారని జరిగిన గ్రామసభలో పలువురు ఆరోపించారు లబ్ధిదారుల ఎంపిక నిజాయితీగా జరగలేదని పలువురు అధికారులతో ప్రజలు వాగ్వి దానికి దిగారు

# సిసి రోడ్ పనులు ప్రారంభం

*ఆత్మకూరు (ఎం) జనవరి 21 ప్రభాతవార్త:*



మండలంలోని పల్లెపాడు గ్రామంలో 5 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో తాజా మాజీ సర్పంచ్ సుబ్బురు వెంకన్న మంగళవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ డైరీ ఆవిష్కరణ

*భువనగిరి, జనవరి 21 ప్రభాతవార్త:*



టీయూడబ్ల్యూజే ( ఐజేయు) 2025 వ సంవత్సరం డైరీ ఆవిష్కరించిన కలెక్టర్ ఎం. హనుమంతరావు, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్ లు మంగళవారం ఆవిష్కరించారు. యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలంటూ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి ,కలెక్టరేట్ ఏవో జగన్, డిపిఆర్ఓ అరుంధతి, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, మరాటి రవి, కందుకూరి సోమయ్య, మరికొండ మల్లేష్ పాశం నవీన్, పాములపర్తి లక్ష్మీనారాయణ, బండారు జగదీష్, భువనగిరి కిషన్, నిమ్మల సురేష్, ఎండి జమాలుద్దీన్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం

*భువనగిరి రూరల్ జనవరి 21 ప్రభాతవార్త:*

పట్టణంలోని ఖిల్లా నగర్ లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి నూతన ఆలయ ప్రతిష్ట జరిగి 41 రోజులు పూర్తి అయినసందర్భంగా మంగళవారం శ్రీ గణపతి పూజా పుణ్యావచనం నవగ్రహ పూజ మన్య సూక్త యుక్తముగా శ్రీ అంజనేయ స్వామికి పంచామృతం అభిషేకం,హోమము నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పునర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు తాడూరు చంద్రయ్య,సభ్యులు దొంత లక్ష్మణ్,తాడురు కిష్టయ్య,ఊట్కూరి భాస్కర్, బుడుమ కృష్ణమూర్తి,నరాల శంకర్ లు సతీసమేతంగా పాల్గొనగా,తాడూరు బిక్షపతి వడి చర్ల కృష్ణ తాడూరు మల్లేష్ నరాల ఎట్టయ్య పల్లెపాటి ఆంజనేయులు సాగంటి సురేష సురేష్ చంద్గారు మనీష్ లతోపాటు భక్తులు పాల్గొన్నారు

# సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగు తుంది

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

**శాలిగౌరారం( నల్గొండ) ప్రభాతవార్త జనవరి 21** రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు లబ్ధిదారుల ఎంపికై నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా, మంగళవారం ఆయన శాలిగౌరారం మండలం ,వంగమర్తి లో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించిన నేపద్యంలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు .ఈ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఏర్పాటైన సమయంలో 17,000 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉండేదని, అయితే గడిచిన 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని, ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పారు. తమ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు ,యువత, రైతులు ,విద్యార్థులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందని , అందుకే అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా పథకాలకు దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, అర్హులైన వారి పేర్లను గ్రామసభల ద్వారా చదివి వినిపించి గ్రామసభల ఆమోదం పొందిన తర్వాత వారికి ఆయా పథకాల కింద లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. జాబితాలో ఎవరి పేర్లైనా రాకుంటే ఆందోళన చెందాల్సినఅవసరం లేదని,ఆయా పథకాలకు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని, గ్రామ సభలోనే దరఖాస్తు సమర్పించ వచ్చని, ఒకవేళ ఎవరైనా గ్రామ సభకు రానివారు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఆత్మీయ భరోసాను అర్హులైన అందరికీ ఇవ్వడం జరుగు తుందని ,అందువల్ల ఎవరు చింతించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధిలో భాగంగా చిత్తరువు నుండి హైవే వరకు రెండు కోట్ల రూపాయలతో రహదారి మంజూరు అయిందని త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, శాలిగౌరారం ప్రత్యేక అధికారి ,ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మన్య నాయక్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరసనలు, నిలదీతల నడుమ గ్రామసభలు

**అర్హులందరినీ లబ్దిదారులుగా ఎంపిక చేయాలి**
**గ్రామాల్లో అధికారులను నిలదీసిన ప్రజలు**
**అనర్హులను ఎంపిక చేయటంపై ఆగ్రహం**





**చిట్యాల రూరల్, జనవరి 21, ప్రభాతవార్త** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం చిట్యాల మండలం లోని ఎలికట్టె, ఏపూర్, బొంగోని చెర్వు, వేంబాయి, గుండ్రాంపల్లి గ్రామాలలో ప్రజాపాలన గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. వ్యవసాయ భూములు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్లు, ఆస్తులు ఉన్న కుటుంబాలను ఆయా పథకాల జాబితాలో అనర్హుల పేర్లను ఎలా చేర్చారని, అర్హుల పేర్లను జాబితాలో ఎందుకు ఇవ్వలేదని అధికారులను ఆయా గ్రామాల ప్రజలు నిరసనలు, నిలదీతల నడుమ గ్రామసభలు కొనసాగాయి. ఎలికట్టెలో గ్రామసభ ఎంపీవో సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభం కాగా పంచాయతీ కార్యదర్శి ప్రసన్న కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ఎంపికైన అర్హుల జాబితాను చదివి వినిపించటంతో వెంటనే పలువురు యువకులు ఆ జాబితాలో అనర్హులను ఏవిధంగా ఎంపిక చేశారంటూ అధికారులను ప్రశ్నిస్తూ నిరసన తెలిపారు. గత పదేళ్ళుగా పలుమార్లు మీసేవా కేంద్రాల్లో ఆన్ లైన్ ద్వారా, ప్రజాపాలన కార్యక్రమంలో, ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాలలో నేరుగా దరఖాస్తు చేసుకున్నప్పటికీ లబ్ధిదారులుగా తమను ఎందుకు అర్హులుగా ఎంపిక చేయలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కుటుంబసభ్యులకు, పరిమితికి మించి వ్యవసాయ భూములన్న వారికి రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు, ఆయా పథకాలకు అర్హుల జాబితాలో ఉన్నారని ఆరోపించారు. దీంతో సభ వద్దకు ఎంపీడీవో జయలక్ష్మీ చేరుకుని ప్రస్తుత జాబితాలో అనర్హులుంటే తొలగిస్తామని, అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకుంటే మరోసారి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అదేవిధంగా ఎలికట్టె, ఏపూర్ గ్రామాల్లో భూములున్న కూలీలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా ఎంపిక చేసినట్లు పలువురు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అధికారులు లబ్ధిదారుల ఎంపిక సర్వే, పరిశీలనలు సరిగా చేయలేదని ఆరోపిస్తూ మరోసారి అర్హులైన వారందరినీ లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కోరుతూ గ్రామస్తుల సంతకాలతో కూడిన దరఖాస్తును అధికారు లకు అందజేశారు. గ్రామసభల్లో ప్రకటించిన జాబితాలో అనర్హులు ఉంటే తొలగిస్తామని, అర్హులను ఎంపిక చేసేందుకు కొత్తగా దరఖాస్తులు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, తహసీల్దార్ కృష్ణనాయక్, ఎంపీవో సత్యనారాయణ, ఏవో పగిడిమర్రి గిరిబాబు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూముల వద్ద మోటార్ ఎలెక్ట్రికల్ వైర్ చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు

**నార్క్యట్పల్లి, జనవరి 21 ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లాలో వ్యవసాయ భూముల వద్ద దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నట్లు నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి తెలిపారు.మంగళవారం నార్కట్పల్లి పోలిస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లావుడ్య తిరుమలేష్ తండ్రి రాములు,వయస్సు:29సం, వృత్తి:కూలి, గ్రామం:గోరెంట్ల తండా, నూతనకల్(లీ), సూర్యపేట్ జిల్లా. ప్రస్తుత నివాసం బంజారా కాలనీ, హయాత్ నగర్, రంగా రెడ్డి జిల్లా అను యువకుడిని ఉదయం సుమారు 10గంటల ప్రాంతములో పక్కా సమాచారముతో నార్కెట్ పల్లి పోలీసులు బస్ స్టాండ్ వద్దకి చేరుకోగా అక్కడ అనుమానాస్పదంగా వున్న లావుడ్య తిరుమలేష్ని ఆపి తనని విచారించగా లావుడ్య తిరుమలేష్ ప్రస్తుత నివాసం బంజారా కాలనీ, హయాత్ నగర్, రంగా రెడ్డి జిల్లా అని, తనకు హైదరాబాద్ లోని బొమ్మల గుడి వద్ద సైదా మరియు శ్రీను పరిచయం అయినారని, తన స్నేహితులు పట్ట పగలు రక్కి చేసి ఉంచిన వ్యవసాయ భూముల వద్ద ఎలెక్ట్రికల్ వైర్ చోరీలకు పాల్పడినాడని తెలిపినాడు.నిందితులు నార్కెట్ పల్లి నుండి ఏనుగులదోరి వెళ్ళు దారి లో నార్కెట్ పల్లి గ్రామ శివారులో సామ కొండల్ రెడ్డి వ్యవసాయ పొలం వద్ద మోటార్ బోర్ వైర్ ని కట్ చేసి చోరికి చేయడానికి ప్రయత్నించినాడు.చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తాను అనుకున్న పథకం ప్రకారముగా వ్యవసాయ భూముల వద్ద ఎలెక్ట్రికల్ వైర్ చోరీలకు పాల్పడుతున్నాడని ఆయన తెలిపారు. నేరస్తులను పట్టుకోవడములో నల్గొండ డి.ఎస్.పి. శ్రీ.కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సిఐ నాగరాజు ఆద్వర్యములో నార్కెట్ పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్, హెడ్ కానిస్టేబుల్ రాము, కానిస్టేబుల్ శివ శంకర్, గిరిబాబు, తిరుమల్, సత్యానారాయణ, అఖిల్, మహేశ్, సాయి కుమార్ ఇతర సిబ్బంది సహకారముతో నేరస్థుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా ఎస్పి ప్రత్యేకముగా అభినంధిచినట్లు ఆయన తెలిపారు.






## వార్డు సభలకు హాజరు కావాలి

**చండూరు,జనవరి21,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 4,5,6 వార్డు ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డులకై బుధవారం ఉదయం10గంటలకు నిర్వహించే వార్డుసభలకు హాజరుకావాలని మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.4వ వార్డు వారికి అంగడిపేట ముత్యాలమ్మగుడి దగ్గర,5వ వార్డు అంగడిపేట వార్డు ఆఫీస్ వద్ద,6 వార్డు వారికి బిసి హాస్టల్ దగ్గర వార్డు సభ నర్వహించడం జరుగుతుందని,ఆయావార్డుల ప్రజలు ఆ వార్డుసభలో పాల్గొనాలని కోరారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**చండూరుగ్రట్టుప్పల,జనవరి21,ప్రభాతవార్త:** అర్హులైన పేద ప్రజలకు రేషన్కార్డులుగానీ,ఇండ్లుగానీ ఇవ్వకుండా అధికారులు,అధికార పార్టీకి కొమ్ముకాసే లిస్టు తయారు చేసి నేడు గ్రామ సభల్లో ప్రవేశపెట్టారని,ఈ తప్పుడు తడకలను రద్దుచేయాలని,అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ మంగళవారం డిమాండ్ చేసింది. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం,బిజెపి నాయకులు దుర్గయ్య,గోపీనాథ్, పాల్గొన్నారు.

## చిట్యాల మండలంలో సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపు

**మండలంలో సాగుకు యోగ్యం కాని భూమి 947 ఎకరాలు**

**చిట్యాల రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :** రైతు భరోసా పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గానూ వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా చిట్యాల పురపాలిక, మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో సాగుకు యోగ్యం కాని భూములను అధికారులు గుర్తించారు. సాగుకు యోగ్యం కాని భూమి 947 ఎకరాలున్నట్లు అధికారుల గణంకాలు పేర్కొంటున్నారు. అందులో చిట్యాల పురపాలిక పరిధిలో 256 ఎకరాలు, ఏపూరులో 56.02 ఎకరాలు, చిన్నకాపర్తిలో 32 ఎకరాలు, గుండ్రాంపల్లిలో 45.38 ఎకరాలు, నేరడలో 136.01 ఎకరాలు, పెద్దకాపర్తిలో 131.01 ఎకరాలు, పేరేపల్లిలో 22.05 ఎకరాలు, సుంకెనపల్లిలో 26.36 ఎకరాలు, తాళ్లవెల్లెంలలో 7.37, ఉరుమడ్లలో 8 ఎకరాలు, వనిపాకలలో 121 ఎకరాలు, వెలిమినేడులో 104.15 ఎకరాలు, వట్టిమర్తిలో 15 ఎకరాలు, ఎలికట్టెలో 14ఎకరాలు సాగుకు యోగ్యం కాని భూములు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అదే విధంగా మండల వ్యాప్తంగా సాగుకు యోగ్యంగా 46,853 ఎకరాల భూములు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**నడిగూడెం, జనవరి 21, ప్రభాతవార్త** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ టీచర్స్, ఎంప్లాయిస్ అసోసియేషన్ 2025 సంవత్సరం క్యాలెండర్ ను మంగళవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు క్యాలెండర్స్ ను అందజేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా గుట్కా వ్యాపారం కొత్త తరహాలో బైక్ పై విక్రయాలు

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 21*

ఒకవైపు ప్రభుత్వం గుట్కాలపై నిషేధ విధించినప్పటికీ గుట్కా వ్యాపారాలను అక్రమార్కులు యదేచ్ఛగా నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి కొన్ని రోజులు గత కొంతకాలంగా నకరికల్లు మండల కేంద్రంలో గుట్కా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోతుంది గుట్కా మాఫియా సరి కొత్త తరహాలో వ్యాపారానికి తెర లేపుతున్నారు అక్ర మార్కులు స్కూటర్లపై లగేజీ బ్యాగుల్లో గుట్కాలను విక్రయిస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి నల్గొండ మరియు సూర్యపేట నుండి నకిరేకల్ పట్టణానికి నిత్యం పదుల సంఖ్యలో చిరు వ్యాపారాల వాహనాలతో గుట్కాలను తరలిస్తున్నారు ఎవరికి అనుమానం రాకుండా చిన్నపాటి లగేజ్ బ్యాగులో కిరాణం బ్యాగులో తీసుకువచ్చి పాన్ షాపులు హోటల్ వద్ద విక్రయిస్తున్నారు గుట్కా నిషేధంపై ఒకవైపు ప్రభుత్వం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ అక్రమార్కుల వ్యాపారాలు కొనసాగుతూనే ఉన్నాయి జిల్లా స్థాయిలో మాఫియా అవతారం ఎత్తి చిరు వ్యాపారుల సహకారంతో వ్యాపారాన్ని గుట్టుగా సాగిస్తున్నారు అక్రమార్కుల ఆగడాలను నిర్వ హించాల్సిన అధికారులు ప్రత్యేక పాత్ర వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి నకిరేకల్ మండల కేంద్రంలో నిత్యం పలుచోట్ల గుట్కా వ్యాపారాలు పాన్ షాప్ లలో కిరాణం షాపులలో వ్యాపారాలు కొనసాగు



తున్నప్పటికీ పట్టించుకోని నాధుడే లేడని దీంతో గుట్కా వ్యాపారాలకు అంది వచ్చిన అవకాశం గా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు గుట్కా విక్రయాలతో యువత తమ ఆరోగ్యాన్ని తీవ్రంగా నష్టపోతున్నప్పటికీ నిలువరించాల్సిన పాలకులు కేవలం ప్రచార ఆర్భాటాలే తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి గుట్కా మాఫ్యాను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు

## పన్నాలగూడెంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహన

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 21*

నకిరేకల్ మున్సిపాలిటీ లో ప్రతిష్టాత్మక పథకాలలో భాగంగా మంగళవారం గ్రామసభ నిర్వహించి ఇందిరమ్మ గృహాలు . రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కార్డుల పంపిణీ పథకాలు సంబంధించి లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు ఈ నెల 26 నుండి పథకాలు ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టగా లబ్ధిదారులు జాబితాలను చదివి వినిపించారు పథకాలకు ఎంపికైన వారే కాకుండా మిగిలిన వారు కూడా తిరిగి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని వివరాలను పర్యవేక్షించిన తర్వాత వారికి కూడా రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారని ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందవలసిందిగా వివరించిన మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత




శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందుతాయి అన్నారు జాబితాలో పేరు లేని వాళ్ళు తిరిగి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య గౌడ్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ కౌన్సిలర్ పన్నాల పావని శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది

# అర్హులను గుర్తించడంలో విఫలం

### గ్రామ సభలో అధికారులపై ప్రజలు ఆగ్రహం



**నార్కట్‌పల్లి , జనవరి 21 ప్రభాతవార్త** నిజమైన అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తమను తాము ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విపలమైందని మండల బిజెపి అధ్యక్షుడు కొరివి శంకర్, గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామ ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు గ్రామంలో గతంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో 150 మంది రేషన్ కార్డుకు దరఖాస్తులు ఇవ్వగా వారిలో కేవలం 20 మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించగానే గ్రామ ప్రజలు ఆగ్రహించి గ్రామ సభ పై నిరసన వ్యక్తం చేసి పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్కటి ప్రజల సమక్షంలో ఎంపిక చేయాలని నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొరివి శంకర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కనీసం పేదలకు రేషన్ కార్డు ఇచ్చే స్థాయిలో కూడా ఆలోచన చేయడంలేదని, ఈరోజు ఒక పేదవానికి రేషన్ కార్డు ఇవ్వకపోవడం వలన ప్రభుత్వం అందిస్తున్న ఎలాంటి సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించబడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన జాప్యం కారణంగా రేషన్ కార్డులను మంజూరు చేయకపోవడం కారణంగా ఇప్పటికే గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆహార భద్రత కింద రేషన్ బియ్యం కూడాపొందలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని మండలంలో దాదాపు 6000 నుండి 8000 వరకు రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉండగా కేవలం దాదాపు 1000 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ప్రజలు రేషన్ కార్డులు, ఇతర పథకాల గురించి నిరసన వ్యక్తం చేస్తున్నారని ఏ ఒక్క గ్రామ సభ కూడా సజావుగా సాగడం లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అంతటి రవి, పనస ఉపేందర్, బంజారా రాజు, బందారపు మహేష్, సాతిరి గణేష్, గంధమల్ల రాజేష్ దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు గ్రామసభలు

*నార్కట్పల్లి, జనవరి 21 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయడానికి మండలంలోని ప్రతి గ్రామంలోనూ గ్రామసభలను ఏర్పాటు చేసి అర్హుల జాబితాలను ప్రకటిస్తున్నారు అధికారులు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని చెరువు గట్టు గ్రామపంచాయితీలో తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టిన పథకాలు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు,ఇందిరమ్మ ఇల్లుకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ చరిత, ఎంపిడిఓ ఉమేష్, పంచాయతీ కార్యదర్శి, ఏఏవో ,ఉపాధి హామీ పథకం ఏపీఓ, టి ఏ , సంబంధిత అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న రాష్ట్ర బి అర్ టి యు ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్

*నకిరేకల్ .ప్రభాతవార్త .*



జనవరి 21 తెలంగాణ భవన్, హైదరాబాద్ నందుబి అర్ టి యు రాష్ట్ర అద్యక్షుడు రాంబాబు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు విశిష్ట అతిధిగా సూర్యాపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి శాసనమండలి పక్ష నేత మదుసుదనాచారీ తీళిళీ రాష్ట్ర కార్యదర్శి రూప్ సింగ్ కనీస వేతన మండలి మాజీ చైర్మన్ నారాయణ ప్రదాన కార్యదర్శి మారయ్య రాష్ట్ర నాయకులు హమాలీ శ్రీను, నిర్మలా రెడ్డి, శివశంకర్, యువరాజు, దానకర్ణాచారి, అన్ని రంగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభను సద్వినియోగం చేసుకోవాలి

### కౌన్సిలర్ గాజుల సుకన్య



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 21** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు దరఖాస్తు చేసుకునేవారు తేదీ. 22/01/ 2025 బుధవారం రోజు ఉదయం 10 గంటలకు నకరికల్లు పట్టణ నాలుగో వార్డు సంతోష్ నగర్ చర్చి వద్ద నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో నాలుగో వార్డ్ ప్రజ లు దరఖాస్తు చేసుకోవాలి గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మరియు నకిరేకల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్

## కుటుంబాలను కలిపిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

నార్కట్‌పల్లి,జనవరి 21 ప్రభాతవార్త ఎన్ని ఇబ్బందులున్నా వెనకడుగు వేయకుండా స్పౌజ్ ఉపాధ్యాయులకు పచ్చజెండా ఊపిన ప్రజా ప్రభుత్వ ప్రజా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు చిలుముల బాల్ రెడ్డి. మంగళవారం ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్‌తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాకాసి జి.ఓ 317 తో చెల్లా చేదురైన కుటుంబాలకు అన్నీ తాన్నై,.. లాఠీ దెబ్బలకు, అక్రమ కేసులకు బెదరక స్పౌజ్ ఉపాధ్యాయుల కుటుంబాలకు బాసటగా నిలిచి నాటి ప్రభుత్వ పెద్దలకు, కుహునా సంఘం నాయకులు, ఎమ్మెల్సీలుగా చలామణి అయిన వారు వత్తాసు పలికితే, ఎంతో ధైర్యంగా వారికి ఎదురునిలిచి తాను మాత్రం స్పౌజ్ బాధితులకు అండగా నిలిచి, నేటి ప్రజా ప్రభుత్వ పెద్దలను మెప్పించి 834 స్పౌజ్ ఉపాధ్యాయులకు బదిలీలు కావడానికి కృషి చేసిన డైనమిక్ లీడర్, లీడర్ ఫర్ టీచర్ కమ్యూనిటీ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి, యావత్ స్పౌజ్ ఉపాధ్యాయుల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# ప్రజా పాలన గ్రామసభ జాబితాలలోని పేర్లపై తలెత్తుతున్న అయోమయాన్ని తొలగిస్తూ స్పష్టత ఇచ్చిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 21*

ఆయా పథకాల కింద గతంలో చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా వచ్చిన జాబితాను మాత్రమే గ్రామసభలలో చదివి వినిపించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. జాబితాలో ఎవరి పేర్లయినా రానట్లయితే కంగారు పడాల్సిన అవసరం లేదని ,అందుకే రాష్ట్ర ప్రభుత్వం అలాంటివారి కోసం ప్రత్యేకంగా గ్రామసభలలోనే తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని, వెసులు బాటును కల్పించిందని తెలిపారు. ఒకవేళ గ్రామ సభలలో కూడా దరఖాస్తు సమర్పించలేకపోతే ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపాలిటీలలో అయితే మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ సేవ కేంద్రాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు దరఖాస్తులను సమర్పించవచ్చని ఆమె పునరు ద్ఘాటించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో కొన్నిచోట్ల కొంతమంది వారి పేర్లు జాబితాలో



లేవని, జాబితా సరిగా లేదంటూ పేర్కొన్న దృష్ట్యా ఆమె పై వివరణ ఇచ్చారు. పై పథకాలకు వచ్చిన దరఖాస్తులలో నుండి చదివిన పేర్లు మాత్రమేనని, ఎట్టి పరిస్థి తులలో అనర్హులు జాబితాలో ఉండరని, అలాగే అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందా లన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని, ఈ మేరకు జాబితాలలో పేర్లు లేని వారందరూ తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామసభలు

**ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందజేయాలి**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, జనవరి 21, ప్రభాతవార్త:** అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల ఉద్దేశమని ఎమ్మెల్యే నేనావాత్ బాలు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు, మండల పరిధిలోని శక్ర తండా గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు సంబంధించిన 4 పథకాల క్రింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలను గ్రామసభలో అందరి సమక్షంలో చదివి వినిపించాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వర్తించదన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు పథకాలు నిరంతరం ప్రక్రియ అని అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, వచ్చిన ప్రతి దరఖాస్తును



తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ పథకాలు వర్తింప చేయడం జరుగుతుందన్నారు. వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, ముక్క మల్ల వెంకటయ్య గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్, కౌన్సిలర్ దేవేందర్ నాయక్, ఆర్డీవో రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్ నాయక్, సీత్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం

**శిలాఫలకాలను ధ్వంసం చేస్తే సహించం**

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**కట్టంగూర్,జనవరి 21, ప్రభాతవార్త** తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండలంలోని అయిటిపాములలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి, అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నడపడం చేతకాక విధ్వంసాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నేతలు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన కూడా అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వము తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో అప్పటి మంత్రులు హరీష్ రావు, కేటీఆర్,జగదీష్ రెడ్డిల సహకారం తో పదివేల ఎకరాలకు సాగు నీరును అందించే ఆయిటి పాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి రూ.వంద కోట్ల నిధులను మంజూరు చెపించడం జరిగిందని, తేదీ 02/08/2021 రోజున లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కేసీఆర్ ప్రభుత్వము జిఓ నెంబర్ 292 ద్వారా రూ.వందకోట్ల రూపాయల నిధులను మంజూరు చేపించడం జరిగిందన్నారు. ఆ తర్వాత ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్ రావు,జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ప్రాజెక్టు పనులను ప్రారంభించడం జరిగిందని, ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని చిరుమర్తి వివరించారు. అప్పుడు ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి సాగునీటిని ఇస్తే ఇక్కడి రైతాంగం కేసీఆర్ ప్రభుత్వానికి కృతజ్ఞులు అవుతారని, అప్పుడు వారి రాజకీయ జీవితం మనుగడ ఉండదని కొన్ని దుష్టశక్తులు వారి అనుచరులతో కోర్టులో కేసులు వేసి అడ్డంకులు సృష్టించారన్నారు. అయినప్పటికీ తాను సంబంధిత అధికారులు వెనుకలిసి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే జరిగే లాభాన్ని, ఇక్కడి రైతాంగం మిమ్మల్ని ఎప్పుడు మరిచిపోదని నచ్చచెప్పి ప్రాజెక్ట్ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. తాను నకిరేకల్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తీసుకువచ్చిన ప్రాజెక్టును ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే నేను ప్రాజెక్టుకు నిధులు తెచ్చనని డబ్బాలు కొడుతున్నాడని విమర్శించారు. నకిరేకల్ నియోజక వర్గంలో ఎక్కడికి వెళ్ళిన గత కేసీఆర్ ప్రభుత్వములో నియోజకవర్గానికి రూ.వందల కోట్ల నిధులను మంజూరు చేయించి, గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే తమ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల శిలా ఫలకాలను చూస్తూ ఓర్వలేక రౌడీ రాజకీయాలు చేస్తూ వాటిని కనిపించకుండా తన అనుచరులను ఉసిగొల్పి ధ్వంసం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని చిరుమర్తి విమర్శించారు. కాంగ్రెస్ గుండల్లారా మీరు చేసిన అభివృద్ధి చెప్పుకోండి కానీ తమ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలను ధ్వంసం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు ధ్వంసం చేసిన శిలాఫలకాన్ని యధా స్థానంలో ఏర్పాటు చేయాలని లేనిఎడల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ఈ.యన్.సి. కార్యాలయాలను ముట్టడి చేస్తామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, బెల్లి సుధాకర్, జీడిపెల్లి ఉపేందర్ రెడ్డి, పోగుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ

## వార్త

# అర్హులైన లబ్ధిదారుల ఎంపికకే గ్రామసభలు

**జడ్పీ సిఈఓ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి**



**కట్టంగూర్, జనవరి 21, ప్రభాతవార్త** అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకే గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని నల్లగొండ జడ్పీ సీఈఓ యన్.ప్రేమ్ కరణ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని కురుమర్తిలో జరిగిన ప్రజా పాలన గ్రామసభ కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకే గ్రామ సభలో నిర్వహించడం జరుగు తుందని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పై అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసు కోవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండలంలోని నల్లకుంటబోళ్ళు, నారగూడెం, భాస్కర్లబాయి, ఇస్మాయిల్ పల్లి, పిట్టంపల్లి తదితర గ్రామాల్లో గ్రామ సభలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, ఆయా గ్రామాలపంచాయతీకార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.


# ప్రజలను మభ్య పెట్టేందుకే గ్రామ సభలు

**బిజెపి నేత గున్నాల నాగరాజు**



**కట్టంగూర్, జనవరి 21, ప్రభాతవార్త** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు హామీలు విఫలం కావడంతో వచ్చే స్థానిక ఎన్నికలలో ప్రజలకు సమాధానం చెప్పలేక గ్రామ సభ లో ఇందిరమ్మ హామీల దరఖాస్తులు అని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని బిజెపి జిల్లా నాయకులు గున్నాల నాగరాజు విమర్శించారు. మంగళవారం అయిన కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులు, ఇంటీ ఇంటీ సర్వే ఆధారంగా విడుదల చేసిన రేషన్ కార్డు జాబితాలో హార్హులైన నిరుపేద కుటుంబాల సంఖ్య ఎంతో గ్రామ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు రేషన్ కార్డులు ఇచ్చి చేతులు దులుపుకునే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.తెలంగాణలోకాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారు లందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశం లో బత్తిని నాగరాజు, పెద్ది సతీష్, పొన్న రమేష్, అశోక్ ఉన్నారు.

# గుమ్మడవల్లి ప్రజాపాలన గ్రామసభలో రభస



**కొండమల్లేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త** : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభ రసాభాసగా మారింది. రాష్ట్రంలో ప్రజా పాలన కాదు కాంగ్రెస్ పాలన నడుస్తుందని గుమ్మడవల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్ అన్నారు. గుమ్మడవల్లిలో జరిగిన ప్రత్యేక గ్రామ సభకు తనకు సమాచారం ఇవ్వలేదని సెక్రెటరీ శ్రవణ్ ను అడిగితే నేను ఎవరికి సమాచారం ఇవ్వలేదని ఊరిలో డప్పు చాటింప చేశామని మీరే తెలుసుకొని రావాలని అసంబద్ధ ముగా మాట్లాడని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేయమని ప్రశ్నిస్తే పోలీసులు వచ్చి అరెస్ట్ చేస్తామని దౌర్జన్యం చేశారని అన్నారు.

# గ్రామాలలో ప్రారంభమైన ప్రజా పాలన గ్రామ సభలు

## అధికారులను నిలదీసిన గ్రామస్తులు

*బీబీనగర్ జనవరి 21, ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు ప్రత్యేక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సర్వే ముగియడంతో మంగళవారం మండలంలోని రహీంఖాన్ గూడ, రాయరావుపేట్, గూడూరు, రుద్రవెల్లి, జంపల్లి తండా, జంపల్లి, గుర్రాల దండి, మగ్గంపల్లి, చిన్నరావులపల్లి, మాదారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభల్లో లబ్ధిదారుల జాబితాను పంచాయతీ కార్యదర్శులు గ్రామాల ప్రత్యేక అధికారులు తెలపగా గ్రామ పెద్దల సమక్షంలో లబ్ధిదారులను గుర్తించారు. జాబితాలో పేర్లు లేని అర్హులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. నిజమైన లబ్ధిదారులను అధికారులు విస్మరించారని వాపోయారు. అధికారులు దరఖాస్తు చేసుకున్న వారిని సరియైన పద్ధతిలో వివరాలు అడగడంలో నిర్లక్ష్య ధోరణి చూపారని పేర్కొన్నారు. నిజమైన లబ్ధిదారులను అధికారులు ఇప్పటికైనా గుర్తించి పథకాలు వర్తింపచేయాలని కోరారు. రాయరావుపేటలో ఒక దశలో ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో పోలీసులు జోక్యం చేసుకొని సముదాయించారు. మరికొన్నిచోట్ల మండల స్థాయి అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ యొక్క ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఎవరు అధైర్య పడద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, గ్రామసభలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తు ఫారములు ఇచ్చి రసీదు పొందాలని తెలిపారు. రాయరావుపేట, జంపల్లి, రహీంఖన్ గూడ గ్రామాలలో అధికారులు తెలిపిన జాబితాలో తప్పిదాలు ఉన్నాయని అర్హులు కాకుండా అనర్హుల పేర్లే ఎక్కువగా ఉన్నాయని మాజీ సర్పంచులు బొర్ర సంతోషరమేష్, మంచాల రవి కుమార్, రాజేందర్ నాయక్ లు అధికారులను నిలదీశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, ప్రియాంక, పంచాయతీ కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, వెంకటేశ్వర్ రావు, స్పెషల్ ఆఫీసర్ వెంకట్ స్వామి, గ్రామ పెద్దలు జిల్లపల్లి అశోక్ రెడ్డి, పాండల రమేష్ గౌడ్, జిల్లపల్లి రమేష్, ఎండి జానీ, లక్ష్మణ్, వెంకటేష్, ధరావత్ గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

*ఆలేరు జనవరి 21 ప్రభాతవార్త*



ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు మండలం మంతపురి గ్రామం, ఆలేరు మున్సిపల్ 1 వ వార్డు లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేయాలని సంకల్పంతో ఆర్డిఓ ఎం కృష్ణారెడ్డి, డి ఆర్ డి ఓ. నాగిరెడ్డి, అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ సభ, వార్డు సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు కొత్త రేషన్ కార్డు అర్హులైన లబ్ధిదారులు 89 , ఇందిరమ్మ ఇల్లు 74 , సొంత ప్లాటు లేని వారు 14, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 44, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములు 42 ఎకరాలు గుర్తించామని, ఆలేరు మున్సిపాలిటీ మొదటి వార్డు లో రేషన్ కార్డు 180, ఇందిరమ్మ ఇల్లు కోసం ఇంటి స్థలం ఉన్నవారు 47, అర్హులై ఉండి ఇంటి స్థలం లేనివారు 120 మంది లబ్ధిదారుల పేర్లను గ్రామసభలో అధికారులు చదివి వినిపించారు. అనంతరం విలేకరులు సమావేశంలో ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. నాలుగో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా అందుతాయని, ఎవరు కూడా ధైర్యం కోల్పో వద్దన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో 40 లక్షల మందికి రేషన్ కార్డు అందజేస్తున్నామని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలేరు తహసిల్దార్ ఆంజిరెడ్డి, మండల పశు వైద్యాధికారి ని చైతన్య, జిల్లా వ్యవసాయ అధికారులు గోపాల్, అనురాధ, ఎంపీఓ శ్రీనివాస్ గౌడ్, ఏవో శాలిని,మున్సిపల్ కమిషనర్ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాడి వెంకటేశ్వర్లు రాజు, ఎం ఏ ఏజాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, కర్రె అజయ్, పెరపు రాములు, కర్రె ఎల్లయ్య, కందుల శంకర్, పల్లె శ్రీనివాస్, కుళ్ళ నర్సింహులు, అంగడి ఆంజనేయులు,విక్రమ్, వట్టిపల్లి శ్రీనివాస్, పోరల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించండి

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు.

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టీ లెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి. నిత్య సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేసిన విషయమై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులను చైతన్య పరిచి ఫిర్యాదులు తీసుకుని జిల్లాలో రెండు కేసులు నమోదు చేశాం అని ఎస్పీ గుర్తుచేశారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టె సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, వాట్సప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే నగదు తిరిగి పొందే అవకాశం ఉంటుంది. జిల్లా లో సైబర్ సెక్యూరిటీ సెల్ నిర్వహిస్తున్నము. డి.ఎస్.పి ఆధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ సిబ్బంది పని చేస్తున్నారు అని అన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా వైద్య అధికారి కోటాచలం

*మోతె.. జనవరి 21 ప్రభాతవార్త..*



విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి కోటాచలం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి పలు రికార్డుల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమయపాలన పాటించాలని, ఆన్లైన్ సర్వీస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి ఉన్నతాధికారులకు వివరాలను క్షేత్రస్థాయిలో అందించాలన్నారు. గర్భిణీ స్త్రీలను సాధారణ కాన్పుల కోసం ప్రోత్సహించాలని, సాధారణ కాన్పులయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యన్ యూ హెచ్ ఎం. ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ రాజేష్ , ఆయుష్ డాక్టర్ వాణి ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుశర్ల సత్యనారాయణకు ప్రతిష్టాత్మక అవార్డు

*మోతె.. జనవరి 21 ప్రభాతవార్త..*



మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన అటవీ ప్రేమికుడు, జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు , దూశర్ల సత్యనారాయణ తన 70 ఎకరాల విస్తీర్ణంలో అడవిని సృష్టించాడు. దీంతో పర్యావరణ వేత్తగా తెలంగాణ గవర్నర్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ 2024 సంవత్సరం కు గాను అవార్డు వరించింది. ఈనెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకోనున్నారు. ఈ అవార్డుతో పాటు రెండు లక్షల నగదు, జ్ఞాపకను తీసుకోనున్నారు.

# గ్యాస్ సబ్సిడీ రావడం లేదని. ఎమ్మెల్యేని ప్రశ్నించిన మహిళలు

*మోత్కూర్ జనవరి 21 ప్రభాతవార్త.*

మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతు గ్యాస్ సబ్సిడీ వస్తుందా అని మహిళలు ప్రశ్నించారు గ్యాస్ సబ్సిడీ రావడం లేదని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 46 రూపాయలు మాత్రమే అకౌంట్ లో పడుతున్నాయని 500 రూపాయల సబ్సిడీ రావడం లేదని తెలిపారు గ్రామంలో చాలామంది మహిళలకు గ్యాస్ 500 రూపాయల సబ్సిడీ పడటం లేదని ఎమ్మెల్యే నీ మహిళలు ప్రశ్నించారు మహిళలు అకౌంట్లో సరిగా చూసుకోవడం లేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు ప్రతిరోజు మా అకౌంట్ బ్యాలెన్స్ ను గ్యాస్ సిలిండర్ కొన్న తర్వాత పడుతున్న సబ్సిడీ చెక్ చేసుకుంటున్నామని నేటి వరకు ఎవరికీ గ్రామంలో సరిగా రావడం లేదని మహిళలు ఎదురు జవాబు తెలిపారు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నారని అడిగినప్పుడు సీటు లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారు దీంతో మహిళలను అడగకుండానే తన ప్రసంగాన్ని కొనసాగించారు

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ గంగాధర్

*బొమ్మలరామారం జనవరి 20 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రజా పాలనలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభ లో భాగంగా మంగళవారం మండలంలోని యావపూర్ గ్రామం లో జరిగిన సభ లో యాదాద్రి భువనగిరి జిల్లా అడిసినల్ కలెక్టర్ గంగాధర్ పాలుగొని మాట్లాడుతూ గ్రామ సభలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు గ్రామ సభలకు ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమం లో యం ఆర్ ఓ శ్రీనివాస్ గ్రామ నాయకులు రాజు శ్రీనివాస్ మరియు గ్రామస్థలు పాలుగోన్నారు.

# తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదు



**- ఏ విచారణకైనా సిద్ధం, కార్యదర్శి గాయత్రి**

*మిర్యాలగూడ, జనవరి 21 ప్రభాతవార్త*

తనపై కొందరు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారని, తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఏ విచారణకైనా సిద్ధమేనని మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామపంచాయతీ కార్యదర్శి గాయత్రి అన్నారు. మంగళవారం స్థానికంగాఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తను చెప్పిన పనులు చేస్తూ అనుకూలంగా లేనని మాజీ ఎంపిటిసి భర్త సురేష్ తనపై లేనిపోనిఆరోపణలు చేస్తున్నాడని, గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ, ట్యాంకర్ రిజిస్ట్రేషన్ కోసం డబ్బులు డ్రా చేశారనడం అవాస్తవమన్నారు. తాను బాధ్యతతీసుకున్న తర్వాత పంచాయతీ పరిధిలో ఎలాంటి లేఅవుట్స్ జరగలేదని, పలు రకాల ధ్రువీకరణ పత్రాలకు డబ్బులు తీసుకోలేదన్నారు. తన ఖాళీస్థలంలో ఇల్లు ఉన్నట్లుగా రికార్డు ఎక్కించలేదని కోపంతో తనపై సురేష్ పనిగట్టుకొని సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, అధికారులకు ఫిర్యాదు చేస్తూ తనను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఎలాంటి విచారణకైనా సిద్ధమేనన్నారు.

## నిజమైన అర్హులను గాలికి వదిలేసిన ప్రజా పాలన



*వేములపల్లి ,జనవరి 21 ప్రభాతవార్త:*

వేములపల్లి మండలంలోని బుగ్గ బావి గూడెం గ్రామంలో ఈరోజు ప్రజా పాలన నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా లబ్ధిదారులను గుర్తించడంలో నిజమైన అర్హులను గుర్తించలేదు అలాగే నూతన రేషన్ కార్డులు గుర్తించిన విషయంలో నిరుపేదలను గుర్తించకుండా అన్ని రకాల ఆస్తిపాస్తులు ఉన్నటువంటి ప్రస్తుత పాలకవర్గ రాజకీయ కార్యకర్తలను గుర్తించటం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపులో కూడా పేరుకి 140 మంది పేర్లు గుర్తించినట్లు పంచాయతీ కార్యదర్శి చెబుతున్నటువంటి పరిస్థితి వాస్తవంగా గ్రామపంచాయతీ కార్యదర్శి లబ్ధిదారుల గుర్తింపులో తన ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ప్రజా పాలనలో ఈరోజు ప్రకటించిన పేర్లు వాస్తవంగా అంతకుముందు ప్రజావాణి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకి ఫలితం లేకుండా పోయింది కేవలం గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది వ్యక్తిగత సలహాల మేరకు ఈరోజు రేషన్ కార్డు వచ్చిన వారి పేర్లు గాని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేర్లు గాని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల పేర్లు కానీ ప్రకటించినటువంటి పరిస్థితి ఈ పేర్లన్నింటిని పునః పరిశీలించి నిజమైన అర్హులకి పథకాలు అందేలా అధికారులు వ్యవహరించాలని కోరినారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయకులు రెడ్డబోయిన యాదయ్య ఇసరం మణిదీప్ పుట్ట జానయ్య పుట్ట వెంకన్న మోదుగు శైలజ అని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## ప్రజా పాలన గ్రామసభలు ప్రారంభం



*త్రిపురారం. ప్రభాత వార్త:*

పరుగు లేని పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకతతో అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన గ్రామసభలు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను వడపోసి రూపొందించిన ముసాయిదా జాబితా ఈనెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అధికారుల బృందం ఈనెల 21 నుండి 24 వరకు నిర్ణీత సమయంలో నిర్దేశిత ప్రాంతంలో ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించే ప్రజా పాలన గ్రామసభల్లో ఆయా పథకాలకు అర్హులైన అధ్యయనాలు ఎంపిక చేయడంతో పాటు, గతంలో ఆయా పథకాలకు దరఖాస్తులు చేయని వారు ఈ గ్రామ సభలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ పథకాల అమలు ప్ర క్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన లబ్దిదారులు ఆందోళన చెందకుండా ఆయన పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, మండల వ్యవసాయాధికారి పార్వతీ చౌహాన్, మండల విద్యాధికారి రమావత్ ర వినాయక్, ఏఈలు గార్లపాటి వెంకట్ రెడ్డి, బోడ మోహన్ గాంధీ, ఏపీవో శ్యామల, ఏపీఎం అశోక్ తో పాటు నాగరాజు, స్వాతి, అబ్దుల్ సమీర్, భారతి పంచాయతీ కార్యదర్శులు కోడి రెక్క రాజేందర్, షేక్ జావర్, శ్యాంసుందర్ రెడ్డి, ఏ. జ్యోతి, కే. జ్యోతి, మంగమ్మ లింగం రాధిక, మందడి సతీష్ రెడ్డి, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఆత్మీయ భరోసా అందజేయాలి



*త్రిపురారం.ప్రభాతవార్త:*

ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు ఎలాంటి వ్యవసాయ భూములు లేని ఉపాధి హామీ కూలీలలో కనీస పని దినాల ప్రాతిపదికన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రెమడాల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసి ఎలాంటి వ్యవసాయ భూములు లేని కుటుంబాలు మాత్రమే ఈ పథకానికి అర్హులని, అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన లో పారదర్శకత లోపించి మండల కేంద్రంలో సుమారు 2200 జాబ్ కార్డులు ఉంటే కేవలం ఐదుగురిని మాత్రమే ఈ పథకానికి ఎంపిక చేయడం శో చనీ యమన్నారు. పథకం పారదర్శకంగా అమలు చేసేందుకు వాస్తవమైన లబ్దిదారులను గుర్తించి పథకం వర్తింప చేయాలన్నారు. ఆయన వెంట మహేష్,రామకృష్ణ, హరీష్, మధు, హుస్సేన్ తదితరులున్నారు.

# గ్రామసభల లో , ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తూల స్వీకరణ

*:మాడుగులపల్లి, జనవరి 21 ప్రభాతవార్త.*

తెలంగాణ ప్రభుత్వం అందించనున్న నాలుగు సంక్షేమ పథకాలకు, దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయని, గతంలో కులగణ న ఆధారంగా ప్రభుత్వ అధికారులు జనవరి 16 తారీకు నుంచి 20 వరకు సర్వే చేపట్టరు, సర్వే లో అర్హుల జాబితాను సిద్ధం చేసి జనవరి 21 నుండి 24 తారీకులలో జాబితాను ప్రదర్శించాల్సి ఉండగా. అర్హుల జాబితాలో అనేకమంది పేర్లు కనిపించక పోవడం తో, మరో సారి, ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు మంగళవారం నుండి, గ్రామ సభలలో పేదలు అనేక మంది ప్రభుత్వం అందించనున్న. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల కు, అర్హులైన పెదలను, ఎంపిక చేయాలనీ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం మంగళ వారం నాడు కన్నెకల్, గారకుంటపాలెం, మాచనపల్లి, దాచారం, అభంగా పురం, కేశవపురం, గ్రామాలలో, అధికారులు తహసీల్దార్ సురేష్ , ఎమ్ పి డి ఓ తిరుమల స్వామి , ఎమ్ ఈ ఓ వెంకటమ్మ , ఎమ్ ఏ ఓ శివరాం , ఎమ్ పి ఓ సంగీత , ఏ పి ఓ శ్రీనివాస్ రెడ్డి , ఏ పి ఎమ్ చంద్ర శేఖర్ ల సమక్షంలో నిర్వహించినట్లు ఎమ్ పి డి ఓ తిరుమల స్వామి తెలిపారు.






## మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ అవిష్కరణ

*మిర్యాలగూడ, జనవరి 21 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ మిర్యాలగూడ డివిజన్ 2025 క్యాలెండర్‌ను మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అవిష్కరించారు. సంఘం డివిజన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి ఎంఏ జానీపాషా,సాజిత్అలీ, ఎండి అజీముద్దీన్‌ల అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ మాట్లాడుతూ మైనార్టీ ఉద్యోగులుసామాజిక స్పృహతో బాధ్యత కలిగిన ఈ సంఘం అధ్వర్యంలో సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సంఘ అభివృద్దికి తమవంతు సహకారంఅందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ఎటిఓ విజయకుమారి, ఎస్‌టిఓ వి.ప్రమీల, సహాయ కోశాధికారి, ఉపకోశాధికారితో పాటు దస్తగిరి, సహ అధ్యక్షులు నుస్రత్అలీ,ఎండి మహమ్మదుల్లాసాహెబ్, మెహర్ ఉన్నీసాబేగం, అహ్మద్, మౌలానా, రషీద్, ఫిరోజ్‌ఖాన్‌తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

*: మాడుగులపల్లి, జనవరి 21 ప్రభాతవార్త.*

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలలో మరోసారి దరఖాస్తూ చేసుకునేందుకు గైడ్ లైన్స్ రాగ, దీంతో గ్రామ సభలన్ని దరఖాస్తూ దారులతో కిటకిట లాడాయి, కాగా అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు, ప్రతిష్టాత్మకంగా చేపట్టి అందించనున్న,1) రైతు భరోసా, 2)రేషన్ కార్డుల జారీ, 3)ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 4) ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో, పార్టీలకతీతంగా,నిజమైన అర్హులను గుర్తించి, పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ,రైతుల కు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలనీ (బిఆర్ఎస్ ) భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య. అధికారులను కోరారు.



## పార్టీలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి

*:మాడుగులపల్లి, జనవరి 21 ప్రభాతవార్త.*

కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న సంక్షేమ పతకాలను, అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందజే యాల ని,అధికార పార్టీ నేతలకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేటట్టు చూడాలని మాడుగులపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి అన్నారు. అలాగే రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని అన్నారు.



## టిపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎంఈఓ.

*రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త.*

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్ ) సభ్యత్వ క్యాంపె యిన్ క్యాలెండర్ ఆవిష్కరణలు మంగళవారం చేశారు. రాజపేట మండలంలో వివిధ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహించగా, మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ చే క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వీరభద్రం రాష్ట్ర కౌన్సిలర్ మునుకు వెంకటరెడ్డి, జిల్లా బాధ్యులు పరిపూర్ణ చారి, సత్తిరెడ్డి పాల్గొన్నారు

# క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసం

## - జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

*హుజూర్‌నగర్‌టౌన్ నవరి 21 ప్రభాతవార్త*

క్రీడలతో ప్రతి ఒక 1రికి మానసిక, శారీరక ఉల్లాసం పొందుతారని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ కోర్డులో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, జ్యుడిషియల్ కోర్టు, పోలీస్ సిబ్బందిలకు నిర్వహించబోతున్న క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఏ ఆటలోనైనా గెలుపు ఓటములు సహజమని, ఓడితే మరొకసారి గెలిచేందుకు ప్రాక్టీస్ చేసి ప్రయత్నించి గెలుపుకోసం ముందడుగు వేయాలని అన్నారు. ఆటలోనైనా, వృత్తిలోనైనా స్నేహపూర్వకంగా ముందుకు సాగాలని న్యాయవాదులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా నిర్వహి ంచిన క్యారం పోటీలు జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ టీం విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య,క్రీ డల కార్యదర్శి గుగులోతు వెంకటేష్‌నాయక్,



న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,నట్టె సత్య నారాయ అంజయ్య,విజికె. మూర్తి,ప్రదీప్తి,సంధ్య,జుట్టుకొండ సత్యనా నర్సిం హరావు,పాలేటి శ్రీనివాసరావు,బుడిగె నరేష్,రమణారెడ్డి,నగేష్‌రాథోడ్,కొట్టు సురేష్,మామిడి వెం కయ్య,అడవి రాముడు,బాలాజీనాయక్,శ్రీనునాయక్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ దక్కేలా కృషి చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక 1రికి దక్కేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని డిసిసి మాజీఉపాధ్యక్షుడు ఎస్.కె.మన్సూర్ అలీ అనా న్నరు. మంగళవారం పట్టణంలోని 5వ వార్డు వర్తక సంఘంలో జరిగిన వార్డుసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వ పథకాలతో మేలు చేయడం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వాటిని అందించేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో నిరక్షరాస్యులు, పేదలకు ప్రభుత్వ పథకాల దరఖాస్తుల్లో ఇబ ్బందులు ఎదురైతే అధికారులు చొరవతో వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆర్డీవో వి.శ్రీనివాసులు , కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ పట్టణంలో మంగళవారం పట్టణంలోని 1, 2, 3, 4, 5, 6, 7 వార్డులలో వార్డు సభలను నిర్వహించి రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన



వారి జాబితా ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల విషయంలో సవరణలకు సంబంధిత అధికారుల ద్వారా ఆన్‌లైన్‌లో వాటిని సరి చేసుకోవాలని తెలిపారు. వార్డులలో జరుగుతున్న కార్యక్రమంలో అర్హులై దరఖాస్తు చేసుకున్న వారు పాల్గొని తమ వివరాలను చూసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దొంగరి మంగమ్మ, గెల్లి రవి,వార్డు అధికారులు,వార్డుప్రజలు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి మేళ్లచెరువు జాతరలో కొబ్బరికాయలు అమ్మకం హక్కు పొందేందుకు 24న వేలం పాట

*మేళ్లచెరువు జనవరి 21 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన జాతర ఏర్పాట్ల సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జు ల కొండారెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి శివపార్వతుల కళ్యాణ బ్రహ్మోత్స వముల 5 రోజుల తిరునాళ్ల జాతరలో ఆలయ ప్రాంగణంలో కొబ్బరికా యలు, లడ్డు ప్రసాదములు అమ్ముకునేందుకు హక్కు పొందే బహిరంగ వేలంపాట కార్యక్రమాన్ని ఈనెల 24వ తేదీన ఉదయం 10గం.లకు ఆల యప్రాం గణంలోని ర్వహిస్తామని అన్నారు. ఆసక్తి గల వ్యాపారులంతా ఈ వేలం పాట కార్య క్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి తోపాటు ధర్మకర్తలంతా పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో గ్రామాలు అభివృద్ధి

*మేళ్లచెరువు జనవరి 21 ప్రభాతవార్త*



మండలంలోని రేవూరు గ్రామంలో మంగళవారం రూ.5 లక్షల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓబిసి చైర్మన్ శెట్టి రామచంద్రరావు మాట్లాడుతూ ఉపాధి హామీ నిధుల ద్వారా అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,సుధాకర్‌రెడ్డి,సత్యనారాయణ,శ్రీనివాసరావు,హనుమంతరావు, బొమ్మకంటి కొండలు,లక్ష్మినారాయణ,సీతారామయ్య,సాదం కోటయ య్యతోపాటు అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొనా న్నరు.

## నేరేడుచర్ల మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

*నేరేడుచర్ల జనవరి 21 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసినట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు, ఆయన మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం చివరి సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో మంజూరైన 15 కోట్ల రూపాయలు విడుదల కాకపోవడంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో విడుదల చేయగా పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు, 150 కోట్ల రూపాయలతో పట్టణంలో సిసి రహదారులు మురికి కాలువల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు, డంపింగ్ యార్డ్ వలన పాత నేరేడుచర్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నందున యార్డు తరలింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, పాలకవర్గం పదవీకాలం పూర్తి కావస్తున్నప్పటికీ మంత్రి ఉత్తమ్ సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు, ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకటరెడ్డి, రణపంగా నాగయ్య, షేక్ షహనాజ్, తాళ్లూరి సాయి, షేక్ బాషా, కొదమగుండ్ల సరిత,బానోతు లలిత, నూకల సుగుణమ్మ, వేమూరి నాగవేణి, కుంకు సులోచన, బైరెడ్డి జితేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## గ్రామ సభలు ప్రారంభం

*నేరేడుచర్ల జనవరి 21 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్దిదారుల జాబితా రూపొందించడానికి నిర్వహిస్తున్న గ్రామసభలు నేరేడుచర్లపట్టణము, మండలంలో మంగళవారం ప్రారంభమైనాయి, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3 వార్డులలో మండలంలోని దిర్శించర్ల, దాచారం, పతేపురం, పెంచికల్ దిన్న గ్రామాలలో నిర్వహించిన గ్రామసభల్లో అధికారులు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల జాబితాను ప్రదర్శించి సభల్లో చదివారు, రైతు భరోసా అనర్హుల జాబితాను గ్రామ సభల్లో ప్రకటించి చదివారు, దిర్శించర్ల గ్రామసభలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు రాలేదని అధికారుల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారని పలువురు అధికారులను ప్రశ్నించారు, ఈ గ్రామ సభలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకటరెడ్డి, రణ పంగ నాగయ్య, కొదమగుండ్ల సరిత, బానోతు లలిత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, తాహసిల్దార్ సురిగి సైదులు, ఎండిఒ సోమ సుందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి జావేద్, ఎంపీ ఓ హరి సింగ్, ఎస్ ఐ రవీందర్, ఏపీఎం శేఖర్ , తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ,గ్రామ కార్యదర్శులు రమాదేవి, వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్, వార్డు అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఆర్ పి లు మున్సిపల్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## న్యాయవాదుల క్యాలెండర్ ఆవిష్కరణ

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త*



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ యూనియన్(ఐఏఎల్) ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పలువురు న్యాయవా దులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఐఏఎల్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ న్యాయవాదులకు వృత్తిపరంగా ఎంతో ఉపయోగపడుతుందని న్యాయవాదులందరికీ ఉచితంగా అందజేసిన బాధ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,మామిడి వెంకయ్య,చెనగాని యాదగిరి,వట్టికూటి అంజయ్య,మీసాల అంజయ్య,మద్దుల నాగేశ్వరరావు ,సైదాపు ఉస్సేన్,పాలేటిశ్రీనివాసరావు,మోహన్,బాలాజీనాయక్,శ్రీనునాయక్,వెంకటేష్‌నాయక్,ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి నాయకుడు రాముకు పరామర్శ

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి చింతకాయల రాము నాలుగు రోజుల కిందట రక్తపోటు పెరిగి బ్రెయిన్ స్ట్రోక్‌తో ఖమ్మంలోని తెలంగాణ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండటంతో పలువురు నాయకులు ఆయనను ఆస్పత్రిలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ ఆధ్వర్యంలో అక్కడకు వెళ్లి ఆయన ఆరోగ్య స్థితిని డాక్టర్లను, రామును అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు మెరుగైన చికిత్స అందించాలని తెలిపి త్వరలోనే రాము కోలుకొని తిరిగి క్రియాశీలకంగా రాజకీయాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ గురవయ్య,మేళ్లచెరువు ముకుంటి,పాశం రామరాజు యాదవ్,చలికంటి జానయ్య,చిమట సైదులు,వల్లపుదాసు కృష్ణ,రవినాయక్,బ్రహ్మారెడ్డి,జడ శ్రీను,కంకణాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26 లోగా రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి

*నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త*

రైతు భరోసా పథకం కోసం 31122024 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు, ఇదివరకు పాస్ పుస్తకం వచ్చి రైతు భరోసా /రైతుబంధు పథకం కింద దరఖాస్తు చేసుకొనిరైతులు ఈనెల 26 లోగా దరఖాస్తు చేసుకోవాలని నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి జావేద్ మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు, దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ ఎకౌంటు సేవింగ్ ఖాతా ఈ కేవైసీ అయిన జిరాక్స్. దరఖాస్తు ఫారం నింపి వ్యవసాయ శాఖ కార్యాలయంలో కానీ ఆయా గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత వచ్చి దరఖాస్తు ఫారాలు ఇవ్వాలని కోరారు, రైతు భరోసా పథకం కింద ఖాతా నెంబర్ మార్పులు , వేరే కారణాలతో ఖాతానెంబర్లు మార్చాలనుకునే రైతులు 2412025 వరకు దరఖాస్తు నింపి వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఫారం మీద రాసి ఇవ్వాలని, తెలిపారు,

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

*తుర్కపల్లి, జనవరి 21 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సోమవారం స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై తక్యుద్దీన్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. చదువులతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు అవసరమని అన్నారు.



క్రీడలు నిర్వహించడం పట్ల యజమాన్యాన్ని అభినందించారు. ఐదు పాఠశాలల విద్యార్థులు కోకో, కబడ్డీ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతి విద్యాలయాల అధినేత దశరథ గౌడ్ ,డైరెక్టర్ ప్రతిమ, అరుంధతి స్కూల్ కీసర ప్రిన్సిపల్ ప్రసన్న, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, మాంటిసోరి స్కూల్ రాజపేట ప్రిన్సిపల్ లలితాదేవి ,ఉపాధ్యాయ బృందం, పిఈటిల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

*తుర్కపల్లి, జనవరి 21 ప్రభాతవార్త*

నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. వెంకటాపూర్ గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి లు గ్రామ సభలో పాల్గొన్నారు. మండలంలోని వేల్పుపల్లి, కోనాపూర్, పెద్దతండ, బద్దూ తండా, గొల్లగూడెం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా




పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, అధికారులు పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయునిగా మారి గణితాన్ని బోధించిన జిల్లా కలెక్టర్

*రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త*

రాజపేట మండలం నమిల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం గణితాన్ని బోధించిన జిల్లా కలెక్టర్ గంటసేపు ఉపాధ్యాయునిగా మారారు. ఆకస్మికంగా పాఠశాలను సందర్శించి పదవ తరగతి గదిలో ఉపాధ్యాయులకు సుమారు గంటపాటు గణిత మాస్టారుగా లెక్కలు చెప్పారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల క్రమశిక్షణ, సమాధానాలు చెప్పడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డిని ఉపాధ్యాయ బృందాన్ని



అభినందించారు. పరీక్షల దగ్గర పడుతున్న సందర్భంగా విద్యార్థులు ఇష్టపడి చదవాలని నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఇతర వివరాలు అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు

## సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

*మోటకొండూర్ జనవరి 21 ప్రభాతవార్త*

నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యం అని ఎంపీడీవో ఇందిర,సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతి లాల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆరెగూడెం, నాంచారిపేట, అమ్మనబోలు, చందపల్లి, కొండాపురం, పెద్దబావి గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించారు.మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలైన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారుల



నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జయలక్ష్మి, ఎం పీ ఓ చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారిని రమాదేవి, రెవిన్యూ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్

*రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త*

రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ లో ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ,ఆర్డీవో కృష్ణా రెడ్డి ,డిఆర్ డివో నాగిరెడ్డి లతో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. ప్రజా ప్రభుత్వంలో గత పాలకులు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారుఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు



అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.. టీం లీడర్ దామోదర్ తదితరులున్నారు. ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో లక్ష్మక్క పెల్లి బూరుగుపల్లి రేణిగుంట దూది వెంకటాపురం కొత్తజాల గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు జరగగా ఆవుల కిషన్, నాగవేణి,పద్మజ, సంతోషి నిర్మల, చందా రమేష్ టీం లీడర్లుగా వ్యవహరించారు.




## చెవిలో పువ్వుతో రాజపేట మండల రైతు జేఏసీ నిరసన

*రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త.*

రాజపేట మండలంలోని రైతులు జేఏసీ ఆధ్వర్యంలో చెవిలో పువ్వులు పెట్టుకొని నా లుగో రోజు మంగళవారం చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ రాజపేట మండలానికి 15 ప్యాకేజీ ద్వారా నీళ్లు చెరువులని నింపాలని రైతులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజపేట మండలం రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ మాట్లాడుతూ తాగు జలాలు అందే వరకు రైతు ఉద్యమం ఆగదు అన్నారు. ఈ కార్యక్రమంలో చిగుళ్ల బీరప్ప చలమల్లపల్లి లక్ష్మణ్ మోతే మల్లయ్య మోతే మహేష్ వాన రాశి ఆంజనేయులు వానరాశి యాదగిరి ఎర్రగోగుల వినోదు కూతురు లింగం లింగాల పెద్దలు లింగాల సైదా రాములు పంది రాజు కుమ్మరి శ్రీను చింతల దేవదాసు కాకల్ల కమలాకరు ఎర్రవోకుల మల్లయ్య కాగల మల్లేశం నాగపురి పుల్లయ్య గుమ్మడి మల్లేశం అనేకమంది రైతులు పాల్గొని నిరసన వ్యక్తం చేసారు. మళ్లచెరువుకు నీళ్లు ఇస్తే గొలుసుకట్టుగా ఎన్నో గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటదని,వెంటనే స్పందించి ఎడారిగా ఉన్న గ్రామాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొడుగు రాజు జన్నెపల్లి రవీందర్ రెడ్డి రెడ్డబోయిన రాజు బాలరాజు రెడ్డి గొడుగు లచ్చయ్య మోర చంద్రయ్య రామచంద్రం బాలరాజు సుధాకర్ పెద్ద కిష్టయ్య రాజు ఐలయ్య రవి రామచంద్రం కనకయ్య మొలకల రవి రైతులు పాల్గొన్నారు

## కొత్తజాల గ్రామానికి రేషన్ షాప్ మంజూరి కోసం వినతి

*రాజాపేట జనవరి 21 ప్రభాతవార్త*


రాజాపేట మండలం కొత్తజాల గ్రామానికి రేషన్ షాప్ మంజూరి చేయాలని కోరుతూ తాజా మాజీ సర్పంచ్ ఠాగూర్ ధర్మేందర్ సింగ్ గ్రామస్తులు మంగళవారం గ్రామ సభ ప్రత్యేక అధికారి చందా రమేష్ కు వినతిపత్రం అంద జేశారు. దాదాపు గ్రామస్తులందరూ వినతిపత్రంలో సంతకం చేశారు.



సువ నారు రెండు కిలోమీటర్ల దూరం గల జాల గ్రామం నుండి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నట్లు వృద్ధులు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి

*మోటకొండూర్ జనవరి 21 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బిజెపి మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి , స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు నాపై నమ్మకం ఉంచి బిజెపి పార్టీ మండల పార్టీ అధ్యక్షునిగా అవకాశం కలిపించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , రాష్ట్ర నాయకులకు మండల నాయకులకు బూతు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు

## బడి బయట పిల్లల కోసం పలు గ్రామాలలో సర్వే

*రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త.*

బడి ఈడు పిల్లలు బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడంలో భాగంగా పుత్తగూడెం , పాముకుంట, జాల గ్రామాలలో మంగళవారం ఇంటింటికి వెళ్లి సర్వే చేసారు . బడిబయట పిల్లలకు , తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పాఠశాలకు వచ్చే విధంగా అవగాహన కల్పించారు.

## యువజన కాంగ్రెస్ తోనే గుర్తింపు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

యువజన కాంగ్రెస్ తోనే కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డిలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌజ్ లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా కే బోల్ సీజన్5 పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ లో కష్టపడి పని చేసిన వారికి భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన గుర్తింపు లభిస్తుందన్నారు. భారత యువజన కాంగ్రెస్ కు మూలమైన యువశక్తిని వెలికి తీసేందుకు యంగ్ ఇండియా కే బోల్ సీజన్5 కార్యక్రమం గొప్ప అవకాశమన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున



యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ, నల్లగొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ బేగ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, నాయకులు రావుల రాంబాబు, పందిరి మల్లేష్, జమండ్ల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిలో అంతా భాగస్వామ్యం కావాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

అభివృద్ధి లో అందరూ భాగస్వామ్యులు కావాలని, సూర్యాపేట పట్టణంలో శాంతియుత వాతావరణంలో ఇప్పటి మాదిరిగానే ప్రజలు మున్ముందు కూడ అందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ సా ధారణ సమావేశంలో ఆయన పాల్గొని పదవి కాలం ముగింపు సందర్భంగా కౌన్సిలర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీకి పెద్దఎత్తున నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. సూర్యాపేట పోరాటాల గడ్డ అని, ఇక్కడ వ్యాపారులు కూడ పోరాటాలలో పాల్గొన్న చరిత్ర వుందని, గతంలో సద్దల చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేసకున్నామని, పట్టణ అభివృద్ధి లో శాంతి భద్రతలను కాపాడడంలో సమన్వయంతో కలిసి మెలిసి పనిచేయాలని అన్నా రు.పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ లు ప్రశ్నించారు. బస్తీలలో నీటి సరఫరా ను మెరుగు పరచాలని, పేదలు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్ లు కమీషనర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని, అనేక మార్లు కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

.నూతనకల్.. జనవరి 21 ప్రభాతవార్త.



.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు హాజరై మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజాభివృద్ధియే ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.గత ప్రభుత్వ పాలకులు తుంగతుర్తి నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆర్డీవో వేణుమాధవ్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బాలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాయకులు యాస ఎల్లారెడ్డి,భూరెడ్డి సంజీవరెడ్డి, పన్నాల మల్లారెడ్డి, ఆయా శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు

.నూతనకల్. జనవరి 21 ప్రభాతవార్త.

.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలకు అర్హత కలిగి ఉండి జాబితాలో పేరు లేనటువంటి ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో నిర్వహించే గ్రామసభలలో గాని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని టీక్యా తండ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరై ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి



పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించి మాట్లాడారు.జాబితా ప్రదర్శన అనంతరం అభ్యంతరాలను స్వీకరించిన తర్వాతనే జాబితాలను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందరికి అందుతాయి

మోతె జనవరి 21 ప్రభాతవార్త.

.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు కూడా అధైర్య పడవద్దని జెడ్పి సీఈవో అప్పారావు అన్నారు.మండల పరిధిలోని సిరికొండ గ్రామం లోనీ, గ్రామ సభలో పాల్గొన్నారు. మంగళవారం మండలంలోనీ 10 గ్రామాల లో గ్రామ సభలు నిర్వహించగా గ్రామ సభ లలో అధికారులు రైతు భరోసా ,రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వంటి పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితా ప్రదర్శించారు. జాబితా లో పేర్లు గాని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే గ్రామ సభలను నుండి దరఖాస్తు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నారాయణరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాం నాయక్ , మాజీ జెడ్పిటిసి పి పుల్లారావు, తాసిల్దార్ సంఘమిత్ర ,ఎంపీడీవో ఆంజనేయులు , ఎంఈఓ గోపాలరావు, ఏవో అరుణ, ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రజలు పాల్గొన్నారు.






## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

మద్దిరాల /జనవరి 21: ప్రభాత వార్త

: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. మంగళవారం నాడు మద్దిరాల మండల పరిధిలోని మామిళ్ళ మడవ, తూర్పు తండా, కుంటపల్లి, కుక్కుడం గ్రామంలో అదన కలెక్టర్ రాంబాబు, రెడ్డిగూడెం గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రజా పాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కు గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పైబడి పనిచేసి భూమిలేని నిరుపేదలకు ఈ పథకం వర్తిస్తుందని, రైతు భరోసా ప్రతి రైతుకు ఎకరముకు 12000 చొప్పున రైతు ఖాతాలో జమ అవుతాయని ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డ్స్ ప్రతి నిరుపేద కుటుంబాలకు వస్తాయని లిస్టులో పేరు లేని వాళ్ళు అధైర్య పడవద్దని ప్రజా పాలనగ్రామసభలో దరఖాస్తులు చేసుకోవాలని లేనియెడల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ప్రజా పాలన కౌంటర్లు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగయ్య, తాసిల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, డిపిఎం గోవింద్, ఏవో అనూషరూహి, గుడిపాటి సైదులు, ఏపీవో వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొక్కల విలమల్లు, దగ్గుల మల్లయ్య, బిక్షపతి, బరపటి ఉపేందర్, వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుజా ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## నేడు గిరిప్రదక్షణలో పాల్గొననున్న కల్వకుంట్ల కవిత

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి సన్నిధిలో బుధవారం జరిగే గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొననున్నారని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయమే యాదగిరిగుట్టకు చేరుకుని బుధవారం వేకువజామున 5 గంటలకు కొండకు దిగువన ఉన్న వైకుంఠ ద్వారం నుంచి గిరి ప్రదక్షిణను ప్రారంభించనున్నారని, అనంతరం శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకొని పూజలు జరుపుతారని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి యాదగిరిగుట్ట పట్టణంలోని మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, పార్టీకి చెందిన విద్యార్థి, యువజన, మహిళ, రైతు, సాంస్కృతిక విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పాలకులు అనుసరిస్తున్న విధానాలకుప్రజా పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చు

తుంగతుర్తి జనవరి 22 ప్రభాతవార్త

ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కోవడానికి ప్రజా పోరాటాలే శరణ్యమని దాని ద్వారానే తమ తమ హక్కులు సాధించుకోవచ్చని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఇంటింటా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రజల యొక్క బాధలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలోదొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మోసపూరితమైన వాగ్దానాలను ఇస్తున్నారని అన్నారు. ు సిపిఎం పార్టీ నిత్యం ప్రజల కోసం ప్రజా పోరాటాల నిర్వహించి ఆనాడు జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేటికీ దేశంలో ఉన్న 80 శాతం మంది పేద మధ్యతరగతి వర్గాల మేలు కోసం ప్రభుత్వాలు పనిచేయకుండా కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు ఈ దేశ సంపదను దోచిపెడుతుందనిఅలా జరగకుండా సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు దాటిన ఇంకా అనేకమందికి తినటానికి తిండిగాని ఉండడానికి గూడుగాని సరియైనటువంటి విద్య వైద్యం అందక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పార్లమెంటులో గాని శాసనసభలో గానీ సిపిఎం పార్టీ ప్రతినిధులు లేకపోవడం చేత ప్రజల పక్షాన మాట్లా డేనాయకులు కరువయ్యారని ఆవేదన చెందారు సిపిఎం పార్టీ పోరాటాలను ప్రజలు మద్దతిచ్చి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు పులుసు సత్యం కందాల శంకర్ రెడ్డి మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య దేవరాజు ముత్తయ్య సోమయ్య యాదగిరి పాల్గొన్నారు



# అర్హులైన ప్రతి పేదోడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తాం

**చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలనలో భాగంగా పట్టణంలో లింగారెడ్డిగూడెంలోని 1వ వార్డుతో పాటు 4,7,9,20 వార్డుల్లో ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఈ వార్డు కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రతి పథకానికి అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు పాటుపడుతున్నామన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కు నిజమైన లబ్దిదారులను ఈ వార్డు సభల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా సభలను ఏర్పాటు చేసి అందించేందుకు పాటుపడుతున్నామన్నారు. ఆయా వార్డుల్లో తొలి రోజు జరిగిన సమావేశాల్లో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి



నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, విజయలక్ష్మీ బాలరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కరీం, చోటేబాయ్, ఊడుగు వెంకటేశం తదితరులున్నారు. అదే విధంగా మండలంలోని ఎల్లంబావి, కాటేపు, యనగంటితండా, చింతలగూడెం, కుంట్లగూడెం, ఖైతాపురం గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సభల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలి

**చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త**



కేతెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని, ఇందులో రాజకీయ జోక్యం అవసరం లేకుండా అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశం, రాగీరు కిష్టయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం మందోళ్లగూడెం, సింగరాయిచెర్వు, తూర్పుగూడెం గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాల అమలుల్లో రాజకీయ జోక్యం అవసరం లేదన్నారు. అధికారులే క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి అర్హులకు అందించాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల జోక్యం రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. బొమ్మలకుంట నుంచి సింగరాయిచెర్వుకు కాల్వ వెడల్పు చేయాలని, మందోళ్లగూడెం పాఠశాల నుంచి పర్రెబాయి వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బిసి కమ్యూనిటి హాల్‌కు నిధులు కేటాయించి పూర్తి చేయాలని, నీళ్ల అంజయ్య ఇంటి నుంచి పెద్దకొండూరు వరకు బిటి రోడ్డు వేయాలని, పిల్లాయిపల్లి కాలువ నిర్మాణం చేపట్టాలని స్థానిక పరిశ్రమల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో డైరెక్టర్ బోరెం నర్సిరెడ్డి, కొండ శ్రీశైలం, చెన్నబోయిన వెంకటేశం, చీర్క సంజీవరెడ్డి, చింతల సుదర్శన్, తడక మోహన్, పొట్ట శ్రీను, ఆదిమూలం నందీశ్వర్, శేఖర్, చీరిక అలివేలు, సప్పిడి రాఘవరెడ్డి, మంద బుచ్చిరెడ్డి, యాట ముత్యాలు, పాపగళ్ల శంకరయ్య, శ్యామ్‌సుందర్‌రెడ్డి, వల్లూరి వెంకటేశం, కూరేళ్ల నర్సిరెడ్డి, నరేందర్‌రెడ్డి, అంజయ్య, పాపగళ్ల లింగస్వామి, స్వరాజ్యం, శివ, లెనిన్‌రెడ్డి తదితరులున్నారు.

## అర్హులందరికి ప్రభుత్వ పథకాలు

### -పారదర్శకతకే పెద్దపీట

### -యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**




అర్హులందరికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రభుత్వ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో 1,2,3, వార్డుల్లో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన వార్డు సభలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చెందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్దిదారుల ఎంపిక, పారదర్శకత ప్రాధాన్యతనిస్తూ ఈ మూడు రోజులు వార్డు సభల ద్వారా లబ్దిదారులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. కావున అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు, సమన్వయం చేసుకుంటూ వార్డు సభలను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్, అధికారులు అందరు కూడా వార్డు సభలను దగ్గర ఉండి నడిపించాలని, ప్రజల ఎవ్వరు కూడా అపోహలను,ప్రతిపక్ష పార్టీ లు చేసే అసత్యాలను నమ్మవద్దని,లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా వార్డు సభల ద్వారా అప్లికేషన్ చేసుకోవచ్చునని, ఎవ్వరు అధైర్య పడవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి,వైస్ చైర్మన్ మెడబోయిన కటం రాజ్, కౌన్సిలర్ బూడిద సురేందర్,మరియు బందరపు భిక్షపతి,గౌలికార్ కరణ్ లాల్,ఆకుల పద్మ,భరిగే రామచందర్,ఆకుల చెందర్,మల్లేష్,రకాల రాజు,గణేష్,గుండ్ల నరేష్,మధు,నాగరాజు, మంద శంకర్, జానీ ,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం కలిగించే విధానాలు మానుకోవాలి

### -సిఐటియు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

భవిష్య నిధిలో సభ్యత్వం కలిగిన కార్మికులకు నష్టం కలిగించే విధానాలను వెంటనే విటనాడాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి సుబ్బూరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవార హైదరాబాదులోని బర్కత్పురా ఈపీఎఫ్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈపీఎఫ్ లో కార్మికులు చేరినప్పుడు లేని నిబంధనలు నూతనంగా చేర్చడం వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ముందస్తు అవకాశం ఇచ్చిన తర్వాత ఇలాంటి సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం కలిగించే సవరణలను సిఐటియు పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. కార్మికులు, కార్మిక సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకొని కార్మికులకు నష్టం చేసే సవరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈపీఎఫ్ కమిషనర్ జి రామ్మోహన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ సిఐటియు అనుబంధ యూనియన్ ప్రధాన కార్యదర్శి చెక్క రమేష్, ఉపాధ్యక్షులు పుప్పాల గణేష్, నాయకులు జె వెంకటేష్, గంధమల్ల ప్రణీత తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## లక్ష డప్పులు-వెయ్యి గొంతులను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త**



ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు-వెయ్యి గొంతులను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి పిలుపునిచ్చారు. లక్ష గప్పులు-వెయ్యి గొంతుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం డప్పు ప్రదర్శన నిర్వహించారు. మందకృష్ణ పిలుపు మేరకు నిర్వహించే ఈ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. అనంతరం డప్పుల కమిటీ జిల్లా అధ్యక్షులు మీసాల గణేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా ఉబ్బు ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా నక్క మహేష్, సాంస్కృతిక కార్యదర్శిగా బర్రె సుధాకర్, మున్సిపల్ అధ్యక్షునిగా బద్రి గాలయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, బొడ్డు శ్రావణ్‌కుమార్, చీమకుర్త శ్రీనివాస్; యర్ర శంకర్, పిట్ట శ్రీనివాస్, బర్రె శంకర్, లచ్చయ్య, విష్ణు, యాదగిరి, పరుశురాం, నాగరాజు, ప్రసాద్, బాను, శంకర్, సైదులు, వెంకటేశం, పరమేష్ తదితరులున్నారు.

## మథర్ డెయిరీ ఆస్తులను విక్రయిస్తే సహించేది లేదు

**చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త**



మథర్ డెయిరీ ఆస్తులను విక్రయించాలని చూస్తే సహించేది లేదని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకుని డెయిరీని మరింత బలోపేతం చేయాలని పాడి రైతు, టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు ఉప్పు క్రిష్ణ డిమాండ్ చేశారు. మథర్ డెయిరీ ఆస్తులను విక్రయించాలన్న కు ట్రతో ఫిబ్రవరి 7న జరిగే డెయిరీ జనరల్ బాడీ సమావేశాన్ని అడ్డుకుంటామన్నారు. డెయిరీ ఎన్నికల్లో సంస్థ నష్టాల్లో ఉందని ప్రభుత్వం నుంచి సహకారం పొందే విధంగా ముందుకు సాగుతామని చెప్పి చైర్మన్ ఎన్నికలను పూర్తి చేసుకుని నేడు ఆస్తులను విక్రయించేందుకు డెయిరీ నష్టాల్లో ఉందని చెప్పడం సరికాదన్నారు. పాడి రైతులుగా లేకున్నా నేడు కొంత మంది సంఘాలకు చైర్మన్లుగా అక్రమంగా ఎన్నికై లాభాల్లో ఉన్న సంఘాలను నష్టాల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 7న జరిగే డెయిరీ జనరల్ బాడీ సమావేశంలో పాడి రైతులతో కలిసి పెద్ద ఎత్తున సమావేశాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు.

# ప్రశాంత వాతావరణంలో జరిగిన గ్రామసభలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట మండలం పరిధిలో గ్రామసభలు ప్రారంభమయ్యాయి. మండల పరిధిలో 23 గ్రామపంచాయతీలు ఉండగా ప్రతిరోజు ఆరు గ్రామపంచాయతీలో గ్రామసభను అధికారులు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం యాదగిరిగుట్ట మండల పరిధిలో వంగపల్లి గ్రామపంచాయతీ, చిన్న కందుకూర్, మహబూబ్పేట్, మల్లాగూడెం, చుల్లేరు గ్రామాలలో గ్రామసభ నిర్వహించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన లిస్ట్ గ్రామసభలలో చదివి వినిపించారు. రైతు భరోసా సంబంధించి భూములను ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి సాగుకు వీలుకాని భూములను మరియు వెంచర్ చేసిన భూములను గుర్తించి రైతు భరోసా నుంచి తొలగించడానికి గల కారణాలను గ్రామ సభలలో గ్రామ సభ్యులకు అధికారులు వివరించారు. గ్రామ సభలో రేషన్ కార్డులకు సంబంధించి ప్రజా పాలన ద్వారా వచ్చిన అప్లికేషన్లను మీసేవ ద్వారా వచ్చిన అప్లికేషన్లను ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి లబ్దిదారు పూర్తి వివరాలు సేకరించినట్లుగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అప్లికేషన్ పెట్టుకున్న లబ్దిదారుల వివరాలను ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి సర్వే చేసిన లిస్టు ని గ్రామ సభలలో అధికారులు చదివి వినిపించనున్నారు. ఈ నెల 24 గ్రామ సభల సర్వే పూర్తి చేయబడుతుందని తెలిపారు. గ్రామసభలో నిర్వహించిన సర్వే ఫలితాలను ఈనెల 26 తర్వాత లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వనున్నట్లు యాదగిరిగుట్ట ఎం పీ ఓ సలీం తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలను జయప్రదం చేయండి

నేరేడుచర్ల, జనవరి 21 ప్రభాతవార్త

ఫిబ్రవరి 2న జరిగే ఉమ్మడి నేరేడుచర్ల మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలను జయప్రదం చేయాలని మట్టపల్లి విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య, నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఎన్నికల కరపత్రాన్ని విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ. ఈ ఎన్నికల్లో నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని విశ్వబ్రాహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే విశ్వబ్రాహ్మణ సత్రం నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని, అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా



చేపట్టాల్సిన విధానాల కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు సూరోజు సీతారాములు, కొత్తూరి వెంకటేశ్వర్లు, తునికిపాటి జగన్నాధచారి, లంకెలపల్లి శంకరాచారి, సూరోజు వెంకటేశ్వర్లు, ఉరిమళ్ల రాంమ్మూర్తి, వజ్జల లింగాచారి, జానకిరామాచారి, దేవులపల్లి జనార్ధనాచారి, సూరోజు బ్రహ్మాచారి, కాతోజు వెంకటచారి, మట్టాచారి. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో లోని ఆరుహామీలు అమలు చేయాలి

హుజూర్ నగర్ రూరల్ , జనవరి 21 , ప్రభాతవార్త :

ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు మేనిఫెస్టో లో ప్రకటించిన ఆరు హామీలను కోతలు లేకుండా అమలు చేయాలని మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాదుగుల పరశురాం డిమాండ్ చేశారు. మంగళవారం బూరుగడ్డ మాచవరంలో మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు, భూమిలేని కూలీలకు రూ 12 వేలు ,కవులు రైతులకు రైతు భరోసా రూ15 వేలు, పేదలందరికీ రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి పథకం లోని లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు రూ 2500, కాలేజీ విద్యార్థులనుకు స్కూటీలు, సామాజిక బధ్రత పెన్షన్ రూ 4000 , వికలాంగులకు రూ 6000 పెన్షన్ లు పార్టీలకు అతీతంగా అమలు



చేయాలని డిమాండ్ చేశారు . ఈ పథకాలు అమలు చేయకుంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ నాయకులను ప్రజలే అడ్డుకుంటారని, సార్వత్రిక ఎన్నికల్లో వారికి బుద్ది చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి యరగని గురుస్వామి, సురభి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ ఆర్ పి ఎస్ దిర్శించర్ల గ్రామ కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల జనవరి 21 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ఎమ్ ఆర్ పి ఎస్ గ్రామ కమిటీ మంగళవారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా మిడతపల్లి శీను, ఉపాధ్యక్షులుగా నన్నెపంగ హరీష్, ప్రధాన కార్యదర్శిగా రాపోలు అబ్రహం, కోశాధికారిగా చిట్యాల అబ్రహం, ప్రచార కార్యదర్శిగా వారాల సైదులు, అధికార ప్రతినిధిగా మాతంగి వెంకటేశ్వర్లు లతోపాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు ఈ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరి మల్లయ్య, ఎంఎస్ పి జిల్లా నాయకుడు ఎడవెల్లి చంద్రయ్య, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు ఎడవల్లి అశోక్, ఉమ్మడి మండల అధ్యక్షుడు పారేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.


మఠంపల్లి. జనవరి 21 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు మంగళవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గందరగోళంగా గ్రామసభలు అయోమయంలో లబ్ధిదారులు

గరిడేపల్లి, జనవరి 21, ప్రభాతవార్త :



మండలంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలు గందరగోళంగా మారాయి. సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు కొన్నిచోట్ల గందరగోళంగా మారడమే కాకుండా లబ్దిదారులు అయోమయానికి గురయ్యారు. గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు కు సంబంధించిన జాబితాను అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాల్లో మేము అర్హులైనప్పటికీ జాబితాలో మా పేర్లు లేకపోవడం ఏమిటని అనేకమంది లబ్దిదారులు అధికారులను నిలదీశారు. మాకు పూర్తి అర్హత ఉండి కూడా పేదవారైనప్పటికీ మా పేర్లు రేషన్ కార్డుల జాబితాలో రాకపోవడంపై లబ్దిదారులు అధికారులను ప్రశ్నించారు. మరి కొంతమంది లబ్దిదారులు తమ పేర్లు రాకపోవడంతో మరోసారి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు అధికారులకు అందజేశారు. గ్రామ సభలో ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్న వారు అవసరం లేదని మిగతావారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను గ్రామసభల్లో చదివి వినిపించారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియని ఇప్పుడు అర్హులై ఉండి జాబితాలో పేర్లు రానివారు తర్వాత జాబితాలో వస్తాయని ఎవరు నిరుత్సాహపడి గందరగోళానికి గురి కావద్దని అధికారులు స్పష్టం చేశారు. మండలంలోని గడ్డిపల్లి గానుగబండ గరిడేపల్లి కీతవారిగూడెం లక్ష్మీపురం కావ వారి గూడెం సర్వారం తాళ్ల మల్కాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. వీటిలోని సర్వారం, లక్ష్మీపురం, కీత వారి గూడెం తదితర గ్రామాల్లో జాబితాలో పేర్లు రాని లబ్దిదారులు తమ పేర్లు ఎందుకు రాలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తాసిల్దార్ కవిత, ఎంపీడీవో సరోజ, మండల వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్, మండల విద్యాధికారి చత్రునాయక్, గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్, పి ఆర్ ఏ ఈ కళ్యాణ్, ఏపీఓ సురేష్ తో పాటు పలువురు మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, నాగేశ్వరరావు, సతీష్, సాయిబాబా, బాలాజీ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిక్షారెడ్డి మృతి

గరిడేపల్లి, జనవరి 21, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిగిరెడ్డి భిక్షమా రెడ్డి (80) మంగళవారం మృతి చెందారు. బిక్షమా రెడ్డి మృతి మండలాలను కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. భీష్మా రెడ్డి మృతదేహానికి పూలమాలలు పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కల్మలచెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బచ్చలకూరి



మట్టయ్య, మాజీ సర్పంచి మూలగుండ్ల సీతారామరెడ్డి, సీనియర్ నాయకులు మూలగుండ్ల సైదిరెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

కొత్తగూడ జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోని గోపాలపురం కు చెందిన ఈసం సుదర్శన్ కు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు రూ.42 వేల రూపాయల గల చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాడబోయిన జంపయ్య వైస్ ఎక్స్ ఎంపీపీ, కళ్యాణ్, తదితరులు అందజేశారు.

## రాష్ట్ర అభివద్దే ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి. జనవరి 22. ప్రభాతవార్త

రాష్ట్ర అభివద్దే ప్రభుత్వ లక్ష్యంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజారాజ్యం, ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం ప్రజల మధ్యనే గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. గతంలో నిధులు లేక ఆగిపోయిన వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను సీఎం రేవంత్‌రెడ్డి దష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఆ నిధులతో పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలలో తాను ఆరు మండలాల్లో పాల్గొన్నానని ప్రజాపలన గ్రామసభలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంగా రైతుబరోసా, ఆత్మీయ బరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితాలను పరిశీలించి అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఈనెల-26 నుంచి ఈ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు పెట్టుకోనివారు ఎంపీడీవో కార్యాలయంలో అదనపు డెస్క్‌ను ఏర్పాటు చేస్తారని ప్రజలు అక్కడ తిరిగి దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములకు తప్పా మిగితా సాగు భూములకు రైతుబరోసా అందించనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకర్గంలో రూ.1300 కోట్లతో అభివద్ది పనులను చేపట్టినట్లు తెలిపారు. తుంగతుర్తిలో ఐటీఐ కళాశాలను మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. తిరుమలగిరి ఇంటిగ్రేటెడ్ స్కూల్, మోత్కూర్ ఐటీఐ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తిలోని 365 జాతీయ రహదారి నుంచి రావులపల్లి వరకు రూ.16కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, తిమ్మాపురం నుంచి నూతనకల్ వరకు రూ.32కోట్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని జిల్లాలో ముందు వరుసలో నిలబెడుతానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకుందన్నారు. కాంగ్రెస్ హాయంలో 70ఏళ్ల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు నేటికి చెక్కుచెదరకుండా ఉన్నాయని, కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు రెండేళ్లలోపే కుంగిపోయిందన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు, హరీష్‌రావులకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, నరేష్, జనార్దన్, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన బాలికల హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

## .మెనూ ప్రకారం భోజనం పెట్టటం లేదని ఆగ్రహం వ్యక్తం

*భువనగిరి రూరల్ జనవరి 21 ప్రభాతవార్త :*



భువనగిరి పట్టణ కేంద్రంలోని సింగన్నగూడెం ప్రభుత్వ గిరిజన బాలికల హాస్టల్ ను మంగళవారం కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వంట గదిని, నిత్యావసర సరుకులను పరిశీలిస్తూ మెనూ ప్రకారం వంటకాలు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వార్డెన్ కు శోకాజ్ నోటీసులు జారీ చేశారు. విద్యార్థుల కోరిక మేరకు కంప్యూటర్ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. హాస్టల్ పరిసర ప్రాంతంలో సమస్యగా మారిన డ్రైనేజ్ పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం నిమిత్తం హైదరాబాద్ చౌరస్తా వద్ద బస్ నిలుపాలని ఆర్టీసీ డీఎం కి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల కోరిక మేరకు లైబ్రరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు

# పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకత పాటించాలి

## -గ్రామసభలో తహాశీల్దార్ హరిబాబు

*మిర్యాలగూడ, జనవరి 21 ప్రభాతవార్త*




పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకతో అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలనగ్రామ సభలు మంగళవారం మండలంలోని తడకమళ్ల, లావూడితండా, అలగడప, భల్లూనాయక్‌తండా,అన్నారం, సీత్యాతండా, జప్తివీరప్పగూడెం,ఐలాపురం, కుంటకిందితండాతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించినట్లు మిర్యాలగూడ తహాశీల్దార్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మఅత్మీయ భరోసా పథకాలఅమలుకు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను వడపోసి రూపొందించిన ముసాయిదా జాబితా ఈనెల 16 నుండి 20వ వరకు క్షేత్రస్థాయిలోపరిశీలించిన అధికారుల బృందం ఈనెల 21 నుండి 24 వరకు నిర్ణీత సమయంలో నిర్ధేశిత ప్రాంతంలో ప్రజాభాగస్వామ్యంతో నిర్వహించే గ్రామసభల్లో అయా పథకాలకు అర్హులైన అధ్యయనాలు ఎంపిక చేయడంతో పాటు, అయా పథకాలకు దరఖాస్తులు చేయని ఈ గ్రామసభలో దరఖాస్తుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అయా పథకాలకు కొత్తగా 4 స్కీమ్‌లకు 1371 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మండలంలోనితడకమళ్ల గ్రామంలో రేషన్‌కార్డుల జాబితాలో 13మంది అనర్హుల పేర్లు ఉన్నాయని స్థానికులు గ్రామసభలో తహాశీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా అర్ఐతో విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. ఈ పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన లబ్ధిదారులు అందోళన చెందకుండా పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేష్, పంచాయతీ కార్యదర్శులు నూకల రవీందర్‌రెడ్డి, పాక రాజశేఖర్‌యాదవ్, సతీష్, కోడిరెక్క శైలజ, మోహన్, జగదీష్. శ్రీకాంత్, బంటు మహేష్, వెంకటరమణ, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం

## -భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి 24 వరకు చేపట్టిన గ్రామసభలు మండల వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పురం, మెహర్ నగర్, పట్టణంలోని గాంధీ నగర్, మహమ్మాయి కాలనీ, పద్మనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని పేర్కొన్నారు.గత పది ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులను ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వడంతో పాటు కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం ఇవ్వనున్నామని,ఈ నాలుగు రోజుల్లో జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వాటిని కూడా పరిశీలించి ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి డిపిఓ సునంద, ఇన్చార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్వై వెంకటరెడ్డి, ఆర్ ఐ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేష్,గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలి

## - డీసీవో గజవెల్లి శ్రీనివాసరావు

*మేళ్లచెరువు జనవరి 21 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ, వేపలమాదారం, నల్లబండగూడెం, మంగలికుంటతండా గ్రామ పంచాయితీలలో మంగళవారం జరిగిన గ్రామసభలలో జిల్లా కోఆపరేటివ్ బా ్యంకుల అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ గజవెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలను సక్రమంగా ఉపయోగించుకొని నిరుపేద కుటుంబాలన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, వివిధ పథకాలగురించి లబ్ధిదారుల జాబితాల గురించి వివరించారు. గ్రామ ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ గ్రామ సభల్లో తహసిల్దార్ పోలేని జ్యోతి,ఎంపిడివో ఖా జా అజ్గర్ అలీ,ఎస్ఐ పరమేష్,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,కన్నెకంటి శైలజ,హసావత్ సుశీల,మహ్మద్ మోషిన్ బాబా,మహ్మద్ అబ్దుల్ సుభానీ,వినోద్‌కుమార్,చింతల చె రువు గోపి,చలికంటి నరేష్,జాకోట్ పద్మ,షేక్ రశీద్,పందిళ్లపల్లి గురవారెడ్డి,బండి రామకృష్ణ,బాణోతు సునిత,మొర్రిమేకల వీరనాగరా జు,సతీష్,ఇంది ర,సందీప్‌రెడ్డి,కృ ష్ణవేణి,యూసఫ్‌తోపాటు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు,సిబ ్బంది,మాజీ ప్రజా ప్రతినిధులు,భారీ సంఖ్యలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకాలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 21 , ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ని క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి కి మంగళవారం పంచామృతాలతో అభిషే కాలు, ప్రత్యేకపూజలు నిర్వహి చారు. ప్రదాన ఆలయంలో నిత్య పూజల అనం తరం హనుమాన్ ఆలయాన్ని ప్రత్యే ంగా అలంకరించారు. ఆంజనేయస్వా మికి పూలమాలంకరణ ,108 తమలపాకుల తో పూజ, వడమాల, పులిహోర ప్రసాదాలతో నిత్యార్చన నైవేద్యం హారతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాలల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు,ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

*హుజూర్ నగర్ రూరల్ , జనవరి21, ప్రభాతవార్త:*



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక అమలు పారదర్శకంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం మండలం లోని వేపాలసింగారం గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ శ్రీనివాసులు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు సంక్షేమ పథకాలు ప్రజలకి తెలియజేసి వారి అభిప్రాయాల ను సేకరించటానికి గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్ధిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. రైతు భరోసా పథకానికి గ్రామంలో సాగు చేయని భూములని 15:12 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు . ఈ భూములకి రైతు భరోసా పథకం వర్తించదని చెప్పారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో నమోదు అయి ఉండి 202324 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు . గ్రామం లో 93 మంది కి లబ్ది చేకూరనుందని కలెక్టర్ తెలిపారు. కొత్త రేషన్ కార్డు లు ,మార్పులు చేర్పుల కోసం మీ సేవ , ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న 648 దరఖాస్తులను సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు . లబ్ధిదారుల జాబితా ను నోటీసు బోర్డు ద్వారా వివరించినట్లు కలెక్టర్ తెలిపారు. గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మంది కి ఒక జాబితా , స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 26 తరువాత దరఖాస్తులను సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 163 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 59 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 147 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మోనిక, ఏ పి ఓ శైలజ, సివిల్ సప్లై డి టి నాగేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన బిజెపి జిల్లా నాయకులు

*మోత్కూర్ జనవరి 21 ప్రభాతవార్త*



మోత్కూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్ తండ్రి ఇటీవల మరణించారు విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ కాపు రవి వారి కుటుంబాన్ని పరిమర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారుసూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబా, తిరుమలగిరి మండల అధ్యక్షులు బంగారి రాజుగారు, కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, దీటి సందీప్, బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు చడ మంజుల, రూరల్ అధ్యక్షులు, గుదే మధుసూదన్ యాదవ్, తాడూరి సంతోష్, గణేష్, రమేష్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## సంగి సిద్ధి రాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*గుండాల, జనవరి 21 ప్రభాతవార్త :*



మండలం లోని వెల్మజాల గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగి సిద్ధిరాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఆయన వెల్మజాల గ్రామంలోని సిద్ధి రాములు పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధ్యావ కృష్ణారెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్ మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు ,మాజీ జెడ్పిటిసి కోల్గొండ యాదగిరి తదితరులు పాల్గొని సిద్ధిరాములు మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్,నాయకులు ఇమ్మడి దశరథ ,దేవనబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## జాల మైసమ్మ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం

*రాజపేట, జనవరి 21 ప్రభాతవార్త.*

రాజాపేట మండలం జాల గ్రామంలో ముక్కెర నరసింహులు అకాల మృతి చెందగా మంగళవారం జాల మైసమ్మ ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, కొండ్యాల మల్లారెడ్డి, గంధముల నర్సింలు, కొనియాల నరసింహారెడ్డి, కొల్లూరు ఆంజనేయులు, చెవిటి ప్రభాకర్, ముక్కెర సాయిలు, దూల పురం సురేష్, కోఆపరేటివ్ డైరెక్టర్ భాగ్యరామ్ రెడ్డి లు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాలా మైసమ్మ ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు.

## ఇది ప్రజాపాలన కాదు.. రాక్షస పాలన

*: బీజే పీ కొత్తగూడ జనవరి 21 ప్రభాత వార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఇది ప్రజా ప్రాణ కాదు రాక్షస పాలన అని బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి మురళి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అర్హులైన నిరుపేదలందరికి రేషన్ కార్డులు, పక్కా గృహాలు, రైతుబంధు, ఆసరా పెన్షన్లు ఇస్తామని చెప్పి ప్రజాపాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించి ఇన్నాళ్లు సర్వేలతో కాలం గడిపి ఇప్పుడు కేవలం 10 శాతం మాత్రమే లబ్ధిదారులను ఎంపికచేసి అధికుడా కాంగ్రెస్ నాయకులకు మాత్రమే ఇవ్వడం, రానివారు మళ్ళీ అప్లై చేసుకోమనడం నిజంగా ప్రజలను వంచించడమేనని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఈ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పుడు గ్రామాలలో జరుగుతున్న గ్రామసభల్లో బిజేపీ నాయకులు ఎక్కడికక్కడ అధికారులను నిలదీసి ప్రజల పక్షాన నిలబడి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని, హెచ్చరించారు.

## రాజాపేట ఎస్సై ని సన్మానించిన బిఆర్ఎస్ శ్రేణులు

*రాజాపేట, జనవరి 21, ప్రభాతవార్త.*



రాజాపేట నూతన ఎస్సై అనిల్ కుమార్ ని మంగళవారం రాజాపేట మండల టిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామరెడ్డి, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ మాజీ సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎద్ద రామచంద్రారెడ్డి, నాగిర్తి గోపిరెడ్డి, రాజపేట పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం, ఏమ్మా భాస్కర్, అంకతి సుదర్శన్, ఆకిరెడ్డి నర్సయ్య, తోట సత్తయ్య గౌడ్, ఐరేని నవీన్ కుమార్ పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి మేమున్నాం ఫౌండేషన్ సాయం

*రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త.*

రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన ముక్కెర బాల్ నర్సింలు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మరణించగా మంగళవారం కుటుంబానికి మేమున్నాం ఫౌండేషన్ తరపున 15,000 రూపయలు ఆర్థిక సహాయాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల ఎత్తుగడలో భాగమే ఈ గ్రామసభలు

*నూతనకల్.. జనవరి 21 ప్రభాతవార్త*



..రానున్న స్థానిక సంస్థల( సర్పంచ్) ఎన్నికల ఎత్తుగడలో భాగమే ఈ గ్రామసభల నిర్వహణ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి సంవత్సరం దాటినప్పటికీ అమలు చేయకపోగా ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్రమైన వ్యతిరేకతను నేడు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ,గ్రామసభల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడం కోసం నేడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం వెనక ఆంతర్యాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని, ప్రజాపాలన పేరుతోటి నేడు రేషన్ కార్డులు, రైతు భరోసా,ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో లబ్ధిదారుల్ని మోసం చేస్తూ రాజకీయంగా అనర్హులను ఎంపిక చేసుకుని నిజమైన లబ్దారుల్ని మోసం చేస్తున్నారని ఆత్మీయ భరోసా పేరుతో ఇష్టం వచ్చిన వారి పేర్లను జాబితాలో చేర్చి అసలైన వారిని పక్కన పెట్టారన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం మీ సేవల ద్వారా ప్రజా పాలన దరఖాస్తుల ద్వారా అప్లై చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు అందే విధంగా చూడాలని, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఆత్మీయ భరోసాలో భాగంగా భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించాలని, రైతు భరోసా పథకం కింద సేద్యంగానీ భూములను గుర్తించకుండా సేద్యం చేస్తున్న భూములను సేద్యంగానీ భూములుగా గుర్తిస్తున్నారని దీనివల్ల ఎకరం లోపు,అర ఎకరంలోపు రైతులు అనర్హులుగా మిగులుతున్నారన్నారు.ఇందులో అధికారులు రాజకీయ జోక్యం నివారించాలని తప్పుడు నివేదికలతో రైతులను ఆగం చేస్తే ఊరుకోమని,ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే సంవత్సరం గడుస్తున్న ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిన విధానాన్ని సరిదిద్దుకొని వెంటనే మేనిఫెస్టోలో పేర్కొన్నటువంటి 420 హామీలను అమలులో ప్రజలందరికి అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల్ని అందే విధంగా చూడాలని లేనియెడల ప్రజలందరిని ఐక్యం చేసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని వెంటనే గ్రామ సభల ద్వారా నిజమైన లబ్దిదారులు ఎంపిక చేసి అనర్హులను తొలగించాలని, రాజకీయ జోక్యం లేకుండా అందరికీ అన్ని రకాల పథకాలను అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*..తుంగతుర్తి జనవరి 22. ప్రభాతవార్త*



ప్రజా రవాణా ఆర్టీసీ బాధ్యతని అందుకోసం ప్రజా రవాణా లక్ష్యంగా ఆర్టీసీ బస్సులను నడుపుతున్నామని సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సూర్యాపేట, తుంగతుర్తి వయా గొట్టిపర్తి మీదుగా హన్మకొండ వరకు నడవనున్న నూతన బస్సు సర్వీసులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో హనుమకొండ కు ఈ బస్సు సర్వీసులు ఉండేవని, కొన్ని కారణాలవల్ల బస్సు రద్దు కావడంతో ప్రజల అభీష్టం మేరకు మళ్లీ పునరుద్ధరించినట్లు తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తి నుండి నకిరేకల్ హైవే మీదుగా దిల్సుఖ్ నగర్ వరకు బస్సు సర్వీసులను నడపనున్నట్లు తెలిపారు. ఈ బస్సు సర్వీస్ లను ప్రజలు వినియోగించుకుంటే మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేట కు వెళ్లకుండానే అర్వపల్లి మీదుగా హైదరాబాద్ మహా నగరానికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## రైస్ మిల్ హమాలీ ల కూలి వేతనాలు పెంచాలి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 21, ప్రభాత వార్త :*



హుజూర్ నగర్ పట్టణంతోపాటు సమీప రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న హమాలీ వర్కర్స్ కు వేతన సవ రణ ఒప్పందం ప్రకారం వేతన కూలి రేట్లు పెంచాలని పార్ బాయిల్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మేకల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లులో పనిచేస్తున్న హమాలీల వేతన సవరణ గత నవంబర్ చివరి నాటికే పూర్తి కావడం జరిగిందని డిసెంబర్ మొదటి తేదీ నుండి నూతన వేతన ఒప్పందం చేసుకొని దానిని అమలు చేయాలని తెలియ జేశారు. ఒప్పంద విషయంలో గడువు పూర్తయి 50 రోజులు గడిచినందున వెంటనే హమాలీ కార్మికులతో చర్చలు జరిపి వేతనాలు పెంచాలని రైస్ మిల్లర్స్ ను ఆయన కోరారు. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులు అర్థా కలితో జీవిస్తున్నారని ఒక సంవత్సరం సీజన్లో నాలుగు నెలలే పనులు ఉంటున్నాయని మిగిలిన సంవత్సరం పొడుగునా పని దొరకక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీల పరిస్థితి దారు ణంగా ఉందన్నారు.కార్మికు లందరికీ పనికి తగిన వేతనం ఇవ్వాలని రైస్ మిల్ యజమాను లను కోరారు.ఈ కార్యక్రమం లో కాకి అజయ్, పార్థ బొయిన గురవయ్య, మన్నెం చిన్న నాగేశ్వరరావు, రాజు, పటేల్, ముఖేష్. ప్రభు, రైస్ మిల్ అధ్యక్షులు పోలిశెట్టి నరసింహ రావు, మాజీ అధ్యక్షులు గెల్లి అప్పారావు, గజ్జి ప్రభాకర్, వెంక ట్ నారాయణ, అనిల్, కుక్క డపు కోటేశ్వరరావు, ఇతర కార్మి కులు, రైస్ మిల్ యజమానులు పాల్గొన్నారు.

## పివైఎల్ ఐక్యత సభ ను జయప్రదం చేయండి

*.టేకులపల్లి, ప్రభాతవార్త:*

నేడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం లో జరిగే రెండు ప్రగతిశీల యువజన సంఘంల విలీన ఐక్యత సభను జయప్రదం చేయాలని యువతి యువకులను ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, జిల్లా నాయకులు తోటకూరి. సతీష్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సామ్రాజ్యవాద విష సంస్కృతి కి వ్యతిరేకంగా పోరాడుతున్న రెండు సంఘాలు వేర్వేరు నిర్మాణాలు కలిసి ఉండడం వల్ల బలమైన యువజనోద్యమాన్ని నిర్మించలేక పోతున్నామని కాబట్టి రెండు రాష్ట్ర కార్యవర్గాలు చర్చించుకుని జనవరి 22 న ఆలేరు లో విలీన ఐక్యత సభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.